TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 206 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, జూన్ 27, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

లోక్ సభ స్పీకర్‌గా.. ఓబిర్లా ఎన్నిక

మూజువాణి ఓటుతో రెండోసారి బాధ్యతలు

అభినందించిన ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్

లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓంబిర్లా గెలుపొందారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజువాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరపున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు, ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరపున కె.సురేశ్ పేరును శివసేన (యుబిటి) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానం చేశారు. దీన్ని పలువురు విపక్ష ఎంపీలు బలపర్చారు. అనంతరం స్పీకర్ పదవికి ఎన్నిక చేపట్టారు. మూజువాణీ ఓటుతో చేపట్టిన ఈ ఎన్నిక పక్రియలో ఓం బిర్లా విజేతగా నిలిచారు. స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు.

- న్యూఢిల్లీ, పీపుల్స్ మోటివేషన్

7

బాధ్యతలు స్వీకరించిన మంత్రి జనార్ధన్ రెడ్డి

ఆర్ అండ్ బి నిధుల వెచ్చింపులో జగన్ సర్కార్ విఫలం

అమరావతి,జూన్26(పీపుల్స్ మోటివేషన్) :

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త సర్కార్ ఏర్పడిన తరవాత మంత్రులు వరుసగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా.. పలువురు మంత్రులు తమకు కేటాయించిన శాఖల బాధ్యతలు స్వీకరించారు.. ఇక, ఈ రోజు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిగా బీసీ జనార్ధన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.. సచివాలయంలోని తన ఛాంబర్‌లో మొదట వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్న ఆయన.. ఆ తర్వాత మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా.. ఆయనకు కుటుంబ సభ్యులు, ఆ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి.. కీలక వ్యాఖ్యలు చేశారు.. 2014-19లో ఆర్ అండ్ బీ శాఖకు బడ్జెట్ లో14 వేల 970 కోట్ల రూపాయలు కేటాయించగా రూ.12 వేల 64 కోట్లు ఖర్చు చేయడం జరిగింది..

జగన్‌కు రూల్స్ కూడా తెలియవు

ప్రతిపక్షనేత హోదా ఇస్తే రాదు

ప్రజలు తగిన మెజార్టీ ఇస్తేనే వస్తుంది

సలహాలు ఇచ్చేవారిని మార్చుకుంటే మంచిది

సభవ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు

7

ప్రధాని మోడీతో టిడిపి ఎంపిల భేటీ

న్యూఢిల్లీ,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బుధవారం దిల్లీలో తెదేపా ఎంపీలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదీ వారిని అప్యాయంగా పలకరించి మాట్లాడారు. రాబోయే అయిదేళ్లూ రాష్ట్రంలో, కేంద్రంలో తెదేపా, భాజపా కలిసి పని చేస్తాయని చెప్పారు. నా మిత్రుడు చంద్రబాబు నేతృత్వంలో కలిసి పని చేస్తామని ప్రధాని అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు మోదీ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, బైరెడ్డి శబరి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ప్రధానిని కలిసిన వారిలో ఉన్నారు.

సింపుల్ గవర్నమెంట్.. ఎఫెక్టివ్ గవర్నెన్స్

కుప్పంలో సహా జిల్లాలో అభివృద్ధి పనుల అమలు

పేదరిక నిర్మూలన కుప్పం నుంచే ప్రారంభం

రెండోరోజు కొనసాగిన సిఎం చంద్రబాబు పర్యటన

ప్రజల నుంచి వినతులు స్వీకరణ..అధికారులకు దిశానిర్దేశం

REVIEW MEETING WITH OFFICIALS
HON'BLE CHIEF MINISTER
Sh A CHAND U NAIDU GARU

6

సింపుల్ గవర్నమెంట్.. ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానం అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.. రానున్న రోజుల్లో కుప్పంలో సహా జిల్లాలో అభివృద్ధి పనుల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని తన సొంత నియోజకవర్గం కుప్పం పర్యటనలో కీలక వ్యాఖ్యలు చేశారు సింపుల్ గవర్నమెంట్.. ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానమన్న ఆయన.. సాయంత్రం 6 గంటల తరువాత మంత్రులు సమావేశాలు పెట్టకండని చెప్పాను అన్నారు.. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్ లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండబోవు అన్నారు..

- చిత్తూరు,జూన్26(పీపుల్స్ మోటివేషన్)

కేంద్రమంత్రి గడ్కరీతో.. సిఎం రేవంత్ భేటీ

మంత్రులతో కలసి పలు అంశాలపై చర్చ

రోడ్ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్

ఆర్ఆర్ఆర్ సహా అనేక ప్రాజెక్టులను క్లీయర్ చేయాలని వినతి

5

కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటా

ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేశ్

అమరావతి,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటానని ప్రజలకు మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో బుధవారం నిర్వహించిన 'ప్రజాదర్బార్'కు మంగళగిరితో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేశ్‌ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందిని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం

నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులు నారా లోకేశ్‌ను **(మిగతా7లో..)**

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

రాహుల్‌గాంధీపై.. గురుతర బాధ్యత

విపక్షనేతగా సమర్ధత చాటుకోవాలి

ప్రజల సమస్యలపై చర్చకు పట్టుబట్టాలి

ప్రభుత్వం అప్రమత్తంగా ఉండేలా కన్నేయాలి

న్యూఢిల్లీ,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

చాలాకాలం తరవాత పార్లమెంటులో అధికార, విపక్షం గట్టిగా ఉన్నాయి. దాదాపుగా ఇరు పక్షాల బలాబలాలు ఇంచుమించు సమానంగా ఉన్నాయనే చెప్పాలి. ఈ క్రమంలో విపక్షాలు బలంగా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంది. లోక్‌సభలో చర్చలకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడమే గాకుండా, బాధ్యతాయుంగా సమాధానం ఇవ్వగలగాలి. ఈ క్రమంలో లోక్‌సభలో విపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నియమితుల య్యారు. ఆయనపై ఇప్పుడు గురుతర బాధ్యత ఉంది. ప్రభుత్వం సక్రమ మార్గంలో నడిచేలా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సమర్థంగా పనిచేయాలి. ప్రభుత్వం చేసే తప్పుడు పనులను ఎత్తి చూపాలి. దశాబ్ద కాలం తర్వాత మళ్లీ లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కింది. మోదీని దీటుగా ఎదుర్కొనే సమర్థనేత రాహుల్ ఒక్కడేననే అభిప్రాయంతో ఈ నెల 9న జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) సమావేశం కూడా విపక్ష నేత విషయంలో ఏకగ్రీవంగా తీర్మానించింది. కాంగ్రెస్ అగ్రనేతల ఒత్తిడితో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండేందుకు రాహుల్ తన ఆమోదాన్ని ప్రకటించారు. ఆ వెంటనే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రొటెం స్పీకర్ భర్తృహరికి రాహుల్‌ను తమ పార్టీ తరఫున ప్రధాన ప్రతిపక్ష నేతగా పేర్కొంటూ లేఖ రాశారు. గడిచిన పదేళ్లుగా లోక్‌సభలో విపక్ష నేత హోదా ఖాళీగా ఉంది. ఏదైనా పార్టీ లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష హోదాను పొందాలంటే.. మొత్తం సీట్లలో 10 శాతం స్థానాల్లో గెలిచి ఉండాలి. ప్రస్తుతం లోక్‌సభలో 543 సీట్లున్నాయి. అంటే.. ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కాలంటే 54 సీట్లు తప్పనిసరి. 2014 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ ప్రభంజనంతో.. కాంగ్రెస్ 44 సీట్లతో సరిపెట్టుకుంది. 2019లో కూడా కాంగ్రెస్ పార్టీ 52 స్థానాలను దక్కించుకోగా.. ప్రధాన ప్రతిపక్ష హోదాకు రెండు సీట్లు తక్కువ య్యాయి. ఈ సారి 99 మంది ఎంపీలుండడంతో.. కాంగ్రెస్ ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతకు ప్రత్యేక సభాహక్కులుం టాయి. లోక్‌సభలో సభ్యులకు సీట్లు, గదుల కేటాయింపులు, అధికారిక పత్రాల సరఫరా, పార్లమెంటరీ కమిటీల నియామకం, సభ రోజువారీ కార్య కలాపాల్లో కీలక పాత్ర పోషిస్తారు. సీబీఐ చీఫ్, చీఫ్ విజిలెన్స్ కమిషనర్, కేంద్ర సమాచార హక్కు కమిషనర్, ఎన్నికల ప్రధాన కమిషనర్, ఇతర కమిషనర్ల నియామకానికి సంబంధించిన ప్యానెళ్లలోనూ ప్రధాన ప్రతిపక్ష నేత సభ్యుడిగా ఉంటారు. వీటితోపాటు.. లోక్‌సభలో ప్రజల గళాన్ని వినిపించే అవకాశం విపక్ష నేతకు ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో సభలో అనేక అంశాలను చర్చించేందుకు ఎజెండాను సెట్ చేసే అవకావం కూడా వస్తుంది. అనేక అంవాలపై చర్చను ఇప్పుడు రాహుల్ చేపట్టాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వం కూడా ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్మడం మానుకోవాలి. సంస్థలను బలోపేతం చేస్తూ..నిరుద్యోగ సమస్యలను పరిష్కరించగలగాలి. ఉచిత పథకాల పేరుతో వేలకోట్ల వృధాను అడ్డుకోవాలి. ఉచిత పథకాలపై దేశవ్యాప్త చర్చసాగాలి. అలాగే ఉచితాలతో మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులను కట్టడి చేయాలి. విద్వేషాగ్నులు పెచ్చరిల్లేలా విదేశీ గడ్డపై నుంచి వస్తున్న సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో ప్రజలు, ప్రతిపక్షాలు కూడా ప్రభుత్వానికి అండగా నిలవాలి. విపక్షాలు ఇక కాశ్మీర్‌పై విమర్శలు కట్టిపెట్టాలి. కలసికట్టుగా ముందుకు సాగాలి. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. జోడో యాత్రల సందర్భంగా రాహుల్ అనేక వర్గాలను కలిశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కూడా నిరుద్యోగిత, ధరల పెరుగుదల, మహిళా సమానత్వం, సామాజిక న్యాయంపై హామీలు ఇచ్చింది. ఈ అంశాలపై పార్లమెంట్‌లో గళమెత్తాల్సిన అవరముంది. అది ప్రతిపక్షనేతగా రాహుల్ తన సామర్థ్యాన్ని ప్రదర్శించాలి.

ఫోన్ ట్యాపింగ్ కేసులో బెయిల్ తీర్పు రిజర్వ్

హైదరాబాద్,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు తిరుపతన్న, భుజంగరావు, ప్రణీత్‌రావు బెయిల్ పిటిషన్లపై నాంపల్లి కోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును గురువారానికి రిజర్వు చేసింది. తాము బెయిల్ పిటిషన్ వేసినప్పుడు కోర్టులో ఛార్జిషీట్ లేదని నిందితుల తరఫు న్యాయవాది వాదించారు. కేసులో అరెస్టయిన 90 రోజుల్లో ఛార్జిషీట్ వేయకపోతే మ్యాండేటరీ/డిఫాల్ట్ బెయిల్ ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులు చెబుతున్నాయని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టులో ప్రస్తావించారు. 90 రోజుల్లోనే తాము ఛార్జిషీట్‌వేశామని, వివరాలు సరిగా లేవని తిప్పి పంపడంతో తిరిగి మళ్లీ వేసినట్టు పోలీసుల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఛార్జిషీట్ తిప్పి పంపినంత మాత్రాన ఛార్జిషీట్ వేయనట్లు కాదన్నారు.

స్పీకర్‌పై సమవర్తిలా ప్రవర్తించాలి !

లోక్‌సభ అంటే దేశ ప్రజలందరిని ప్రతిబించే సభ. ఇది ఏ ఒక్కరిదో కాదు. అధికార పక్షమైనా, విపక్షమైనా అంతా ప్రజల ప్రతినిధులుగా ఎన్నుకోబడి వచ్చినవారే. విపక్షంలో ఉన్న వారైనా తమ నియోజకవర్గ ప్రజలకు ప్రాతినిధ్యం వహించేవారుగా గుర్తించాలి. విపక్షం అంటే గంజిలో ఈగలాగా తీసేసే సంస్కృతి పోవాలి. విపక్షానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి, వారు లేవనెత్తే సమస్యలపై చర్చ చేయాలి. ఇలా ఏ ఒక్క సభ్యుడినైనా తిరస్కారానికి గురి చేయకుండా గౌరవించడం ద్వారా పార్లమెంట్ ఔన్నత్యాన్ని పెంపొందిం చాలి. పార్లమెంట్ అంటే ప్రజల సమస్యలపై చర్చకు వేదిక కావాలి. పరిష్కారానికి దారి చూపాలి. సత్వర నిర్ణయాలు తీసుకోవాలి. తద్వారా ప్రజలకు బాసటగా నిలవాలి. అప్పుడే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మిక కుదురుతుంది. ఈ క్రమంలో స్పీకర్ పదవి అన్నది చాల ఉదాత్తమైన పాత్ర పోషించేది. దేశప్రజల సమస్యలను ప్రస్తావించేలా, దానిపై సమగ్రంగా చర్చ జరిగేలా, అలాగే సంప్రదాయాలను పాటించేలా చూడాలి. ఇప్పుడు విపక్ష సభ్యుల సంఖ్య పెరిగినందున గతంలో లాగా బుల్‌డోజ్ వ్యవహారం కుదరదు. అధికార పక్షానికి కొంత తక్కువగా వారికి చేరువలోనే విపక్షం కూడా బలంగానే ఉంది. అందువల్ల సమస్యలను లేవనెత్తినప్పుడు, వాటిపై చర్చ జరిగేలా చూసి, ప్రభుత్వం సంతృప్తికర సమాధానం ఇచ్చేలా చేయడంలో స్పీకర్ కీలక భూమిక పోషించాల్సి ఉంటుంది. ఇది ఇరుపార్టీల మధ్య పోటీ కాదు కనుక చర్చలు చేయడంలో స్పీకర్ ఎక్కువ శ్రద్ద తీసుకోవాలి. దేశ ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు విపక్షం ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది. అవసరమైతే నిలదీస్తుంది. ఈ క్రమంలో స్పీకర్ ధర్మపక్షపాతిగా నిలవాలి. గురుతర బాధ్యతను నిర్వర్తించాలి. దేశంలో లోక్‌సభ స్పీకర్ అనేది ఒక కీలక పదవి. దీని కోసం ప్రతి ఐదేళ్లకోసారి అధికారం, ప్రతిపక్ష నేతల మధ్య పోటీ జరుగుతూనే ఉంటుంది. ఈ క్రమంలోనే స్పీకర్ పదవి కోసం జరిగిన ఎన్నికలో తిరిగి ఓం బిర్లా ఎన్నికయ్యారు. అధికార పక్షానికి చెందిన ఓం బిర్లా కోట నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ప్రతిసారీ ఏకగ్రీవంగా ఎంపిక చేయాలనే లక్ష్యంతో సాగిన పార్లమెంట్ ఇప్పుడు మాత్రం పోటీ ద్వారా స్పీకర్‌ను ఎన్నుకుంది. డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా, బీజేపీ స్పందించలేదు. దీంతో ఆగ్రహించిన ప్రతిపక్షాలు స్పీకర్ పదవి కోసం తమ అభ్యర్థిని నిలబెడుతున్నట్లు ప్రకటించాయి. ఈ క్రమంలో ప్రొటెం స్పీకర్ సభలో ఓటింగ్ నిర్వహించారు. ఎన్డీయేమరోసారి ఓం బిర్లాను అభ్యర్థిగా నిలబెట్టగా, విపక్షాలు కే సురేష్‌ను బరిలోకి దింపాయి. దేశచరిత్రలో స్పీకర్ ఎన్నిక జరగడం ఇది మూడోసారి. లోక్‌సభలోని 542 సీట్లలో, ఎన్‌డిఏకు 293 సీట్లు ఉన్నాయి. విపక్షాలకు సంఖ్యా బలం లేదు. కాబట్టి డిప్యూటీ స్పీకర్ పదవి కూడా ఎన్డీయేకే దక్కే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో ఓం బిర్లా స్పీకర్‌గా మూజువాణి ఓటుతో నెగ్గారు. బిర్లా రెండోసారి స్పీకర్‌గా ఎన్నికైన తొలి బీజేపీ నేతగా చరిత్రకెక్కారు. ఇంతకు ముందు కాంగ్రెస్‌కు చెందిన బలరాం జాఖర్ రెండుసార్లు స్పీకర్‌గా ఉన్నారు. లోక్‌సభలో మొత్తం ఎంపీల సంఖ్య 543. బీజేపీకి 240 మంది ఎంపీలు ఉన్నారు. కాగా ఎన్డీయేకు మొత్తం 293 మంది ఎంపీలు కలరు. టీడీపీ నుంచి 16 మంది, జేడీయూ నుంచి 12 మంది ఎంపీలు ఉన్నారు. ఇండియా కూటమికి 235 మంది ఎంపీలు ఉండగా, వారిలో కాంగ్రెస్‌కు 98 మంది, ఇతరులకు 14 మంది ఉన్నారు. లోక్‌సభలో టీఎంసీకి 29 మంది ఎంపీలు ఉన్నారు. వీరంతా ఆయా ప్రాంతాల ప్రజలకు ప్రతినిధులుగా లోక్‌సభలో అడుగు పెట్టారు. ఈ క్రమంలో అనేక సమస్యలు ఇప్పుడు దేశం ముందున్నాయి. సాధారణంగా విపక్షమే ఈ సమస్యలను ప్రస్తావిస్తుంది. దేశం స్వాతంత్ర్యం సాధించుకుని గర్వంగా 75 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో, కష్టాలు,నష్టాలు భరించి, ఆకలి బాధలను మరచి ప్రజలు దేశం పట్ల తమకున్న భక్తిని చాటు తున్నారు. ఇదే సమయంలో పాలకులు తమ విధానాల్లో, ఆలోచనల్లో మార్పులతో ముందుకు సాగాలి. పటిష్ఠ భారత నిర్మాణానికి కంకణబద్దులు కావాలి. రాజకీయాలను పక్కన పెట్టి సానుకూలంగా ఆలోచన చేసి ముందుకు సాగాల్సిన సమయమిది. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ 75 ఏళ్ల తరవాత కూడా ఇంకా దారిద్య్రం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. విద్యా,వైద్యరంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. పేపర్ లీకేజీల్లాంటివి జరగడం విద్యార్థుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి వాటిపై చర్చించి, అక్రమాలను అరికట్టేందుకు పూనుకోవాలి. ఆహార ధాన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటు న్నామో ఆలోచన చేయాలి. వివిధ రంగాలపై అది చూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రం ప్రభుత్వం ప్రజల కోణంలో ఆలోచించాలి. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఉల్లిపాయలు,కూరగాయల ధరలు దిగిరావడం లేదు. నిత్యవసరాలు అందనంతగా దూసుకు పోతున్నాయి. వంటనూనెలు భగ్గుమంటున్నాయి. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని పాలకులు గుర్తించడం లేదు. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం తాజా ఎన్నికల్లో సైతం చూసాం. ఈ డబ్బుకు లెక్క ఉందో లేదో చెప్పాలి. ఇలా రాజకీయ పార్టీలకు అధికార యావే తప్ప ప్రజలు,దేశ సంక్షేమం కనబడడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్ల ప్రాయంగా ఖర్చవుతోంది. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విలాసాలకు ఖర్చు చేసుకుంటున్నారు. వ్యవసాయరంగం కుంగి కృశించి పోతోంది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు. విద్య మిధ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో తగిన శ్రద్ద చూపడం లేదు. ఈదశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో వందేళ్లయినా మన భారత్ రాత మారదు. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ఇవన్నీ కూడా పార్లమెంట్ వేదికగా చర్చ జరగాలి. విపక్షాలు అమీతుమీ అన్న తీరును పక్కన పెట్టి సమస్యలపై సావధానంగా చర్చించేలా చూసుకోవాలి. విపక్షానికే ఎక్కువ బాధ్యత ఉంటుందని గుర్తించి మసలుకోవాలి. స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లా ఇలాంటి సమస్యలపై చర్చకు ఆస్కారం కల్పించాలి. అప్పుడే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బలోపేతం కాగలదు.

వర్షాభావ పరిస్థితులపై అధ్యయనం చేయాలి

నదుల అనుసంధానం దిశగా అడుగులు వేయాలి

దేశంలో పర్యావరణ విధ్వంసం జరక్కుండా చూడాలి

న్యూఢిల్లీ,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్ట పోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయటపడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధా నించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా

వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. దేశ జనాభా పెరుగుతున్న క్రమంలో మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపని గా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది.

క్షేత్రస్థాయి పాలన పట్టాలెక్కేదెప్పుడో..!

బదిలీల కోసం మండలస్థాయి అధికారుల ఎదురుచూపు..

ప్రజా సమస్యలపై నేతల సిఫార్సు మేరకే స్పందన

ప్యాపిలి, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

సార్వత్రిక ఎన్నికలపర్వం ముగిసింది. కేంద్రంలోను, రాష్ట్రంలోను కొత్త ప్రభుత్వాలు కొలువుదీరాయి. రెండు జిల్లాలకు కొత్త కలెక్టర్లు నియమితులయ్యారు. అయినా పాలన పట్టాలెక్కేదెప్పుడోనని జనం ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించింది. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమల్లోకి వచ్చి యంత్రాంగ “మంతా ఎన్నికల విధుల్లో నిమగమయ్యారు. సాధారణంగా సాగే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ సైతం నిలిచిపోయింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యి ఫలితాలు వెలువడిన అనంతరం జూన్ ఆరో తేదీన ఎన్నికల కోడ్ తొలగించారు. అంటే సుమారు రెండు నెలల 20 రోజులు కోడ్ అమలులో ఉండటంతో ప్రజా సమస్యలన్నీ ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. కోడ్ తొలగి సుమారు 20 రోజులవుతున్నా ఇప్పటికీ పాలనా కార్యక్రమాలు పూర్వ స్థితికి చేరలేదు. గత ప్రభుత్వ విధానాల ఫలితంగా ఏర్పడిన ఇబ్బందుల నుంచి జనం ఉపశమనం కోరుకుంటున్నారు. ప్రధానంగా ధర భారంతోపాటు చెత్త పన్ను ఇతర భారాల ఉపసంహరణ కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. వీటిపై ప్రభుత్వం విధానపర నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తేగాని ప్రజానీకానికి ఉపశమనం దక్కే అవకాశం లేదు. ఈ క్రమంలో కొత్తగా ఎన్నికైన ప్ర జా ప్రతినిధులు ఇప్పు డిప్పుడే తమ కార్యకలాపాలను ము మ్మరం చేశారు. జనం సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకునే ప్రయత్నం చేస్తు న్నారు. ప్రాధాన్యతాక్రమంలో వాటిని పరిష్కరిస్తామని, ఆం దోళన చెందొద్దంటూ భరోసా ఇస్తున్నారు. ఇంతవరకూ బాగానే ఉంది. కొత్త ప్రజాప్రతినిధులొచ్చారు.. కొత్త కలెక్టర్లు నియమితుల య్యారుగాని ఎన్నికల బదిలీల్లో భాగంగా జిల్లాలకు వచ్చిన మండలస్థాయి అధికారులు ఇంకా అక్కడే విధుల్లోఉన్నారు. వీరంతా తమ సొంత జిల్లాలకు ఎప్పుడెళ్తామా అనే మూడ్లో ఉన్నారు. ఈ క్రమంలో తమ సొంత జిల్లాల్లో తమకు అనువైన ప్రాంతాల్లో నియామక ఉత్తర్వులు పొందేందుకు ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు, నేతలను కలిసే పనిలో వీరంతా నిమగమయ్యారు. ఎంఎల్ఎలు, జిల్లా అధికారులు తమ ప్రాంతాలకు వచ్చినప్పుడే వీరు ఎక్కువ అందుబాటులో ఉంటున్నారు. కొత్త ఎంఎల్ఎ లు సైతం తమకు అనుకూలంగా ఉండే అధికారుల కోసం అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, నేతలు సిఫార్సు చేసిన వినతులు, అంశాలపైనే అధికారులు స్పందిస్తున్నారు. క్షేత్రస్థాయిలో తాగునీరు, ఇతర అత్యవసర అంశాలపైనా ఉన్నతాధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. అంతేగాని రోజువారీ దైనందిన కార్యకలాపాలపై డివిజన్, మండలస్థాయి అధికార యంత్రాంగం పెద్దగా దృష్టి సారించడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. కర్నూల్ జిల్లా కలెక్టర్ రోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. కలెక్టర్లు బాధ్యతలు స్వీకరిస్తే బదిలీల పర్వం ప్రారంభమవుతుందని తెలుస్తోంది. అదే జరిగి కొత్త అధికారుల నియామకం జరిగితే వారం, పది రోజుల్లో క్షేత్రస్థాయి అధికార యంత్రాంగం గాడిన పడే అవకాశం ఉంది. ప్రభుత్వ విధానపర నిర్ణయాలు, పథకాల మాట ఎలాగున్నా తాము రోజువారీ ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు కొన్నయినా పరిష్కారమవుతాయని జనం ఎదురుచూస్తున్నారు. ఆ దిశగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు త్వరిగతిన చర్యలు చేపట్టాలని అంతా కోరుతున్నారు.

అతిసార వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

పత్తికొండ, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

అతిసార(డయేరియా) వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెూమియోపతి డాక్టర్ గౌసియా భాను సూచించారు. బుధవారం స్థానిక మంద్రోపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు చేశారు. అతి సారా వ్యాధి అంటే లూజు లేదా నీళ్ల బేదులనే అతి సరా వ్యాధిగా పిలుస్తారు. ఒక వ్యక్తి ఒక రోజులో మూడు లేదా అంతకుమించి నీళ్లబేదులు చేసుకుంటే డయేరియాగా గుర్తిస్తారు. వైరస్ బ్యాక్టీరియా కారణంగా వచ్చే ఈ వ్యాధి కలుషితమైన నీటిని తాగడం, ఆహారాన్ని తినడం వల్ల వస్తుందని అన్నారు. అతిసారా వ్యాధి వల్ల శరీరంలోని లవణాలు కోల్పోయి మనిషిని నిస్సత్తువ ఆవరిస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే కొన్నిసార్లు ఇది ప్రాణాపాయానికి దారితీస్తుంది అన్నారు. జీవన శైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా అతిసార వ్యాధిని త్వరగా పరిష్కరించవచ్చని అన్నారు.పరిశుభ్రమైన మంచినీటిని కాచి వడబోసి తాగాలని,చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, శిశువులకు, చిన్న పిల్లలకు వయసుకు తగిన ఆహారాన్ని ఇవ్వాలన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలను తప్పనిసరిగా ఇవ్వాలని పేర్కొన్నారు. అన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాసీం సాహెబ్, ఉపాధ్యాయులు నాగలక్ష్మి,వెంకటేశ్వర్లు, జిలాన్, కృష్ణమోహన్ ఉన్నారు.

బీజేపీ డోన్ మండల కోఆర్డినేటర్‌గా దేవేంద్ర ఎన్నిక

డోన్, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

భారతీయ జనతా పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో భాగంగా బిజెపి జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించడం జరిగినది. ఈ ఎన్నికలో దొరపల్లి గ్రామానికి చెందిన దేవేంద్రను బిజెపి కార్యకర్తలు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక పట్ల దేవేంద్ర మాట్లాడుతూ డోన్ మండల కోఆర్డినేటర్‌గా ఎన్నుకున్న ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త, మండల, జిల్లా, రాష్ట్ర నాయకుల అందరికీ అదేవిధంగా బిజెపి జిల్లా కోఆర్డినేటర్ అభిరుచి మధు అన్నగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా డోన్ మండలంలోని ప్రజలకి ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

విధులకు హాజరుకానిమందలూరు సచివాలయ సిబ్బందికి మెమో

నంద్యాల/రుద్రవరం, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్) :

విధులకు గైరాజరైనటువంటి మందలూరు సచివాలయ సిబ్బందికి మెమో జారీ చేసినట్లు ఈవోపి ఆర్ డి శ్రీనివాస శర్మ తెలిపారు. బుధవారం ఆయన సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జూన్ 1 నుంచి 26వ తేదీ వరకు హాజర పట్టికలో సంతకాలు చేయనటువంటి 4 గురు సచివాలయ సిబ్బందికి మెమో జారీ చేశామని వారు 3 రోజుల్లోగా మెమోకు తమ వివరణ ఇవ్వాలని తెలియజేశామన్నారు. సచివాలయాలకు సక్రమంగా హాజరుకాని సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. మూమెంట్ రిజిస్టర్ తప్పనిసరిగా సిబ్బంది నిర్వహించాలన్నారు. హాజరు పట్టికలో తప్పని సరిగా సంతకాలు చేయాలన్నారు.

పెండింగ్‌లో ఉన్న పాఠ్య పుస్తకాలను విడుదల చేయాలి : పీడీఎస్‌యూ

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేయాలి : పీడీఎస్‌యూ

కర్నూలు, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న పాఠ్య పుస్తకాలను మరియు విద్యా కానుక కిట్లను ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు పంపిణీ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంనంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు ఈరోజు స్థానిక నంద్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి కి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు ఇంకా అందలేదు తద్వారా ప్రభుత్వ విద్య బలహీనపడే అవకాశం ఉంటుందని గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ఈ ప్రభుత్వం అతి త్వరగా పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యి దాదాపుగా రెండు వారాలు ముగుస్తున్న కూడా ఇంతవరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,విద్యా దీవెన కిట్లు యూనిఫామ్ లు ఇంకా అందకపోవడం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం పూర్తిస్థాయిలో అమలు చేయాలని మేనులో ఎటువంటి మెనూ సరైన క్రమంలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ప్రభుత్వం చొరవ తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు లు కల్పించాలని కోరుతున్నాం మెగా డీఎస్సీని విడుదల చేసి ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అలాగే గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 84 85 117 లను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వినయ్,మహేంద్ర, చరణ్ పాల్గొన్నారు.

ప్రధాన మంత్రి మోదీని కలిసిన కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు

కురుబ సామాజిక వర్గానికి చెందిన కండువాతో మోదీని సత్కరించిన ఎం.పి

డిల్లీ, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

భారత దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసారు..పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో ఉన్న నాగరాజు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు ఇతర టిడిపి ఎం.పిలతో కలిసి ప్రధాన మంత్రి కార్యాలయంలో మోదీని కలిసి కురబ సామాజిక వర్గానికి చెందిన కండువా తో సత్కరించారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితో పాటు కర్నూలు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ప్రధాన మంత్రి మోదీని కోరానని, దీని పై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

కాపు నేస్తంకు వైఎస్ఆర్ పేరు తొలగించాలి

కరెడ్ల దేవి డిమాండ్

హైదరాబాద్, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

2 కోట్ల మంది కాపు సామాజక వర్గము కు చెందిన కాపునేస్తం పథకానికి కాపులకు జీవిత కాల ద్రోహిగా నిరూపించుకున్న వైఎస్ రాజశేఖర రెడ్డి పేరును వెంటనే తొలగించాలని సిఎం చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాసిన లేఖలో సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. దేశంలో అత్యంత అవినీతి అనకొండ గా పేరు పొందిన, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో హామీ ఇచ్చిన కాపు రిజర్వేషన్ ను అడ్డుకున్న, వంగవీటి మోహన రంగా హత్యలో ప్రధాన కూత్రదారుడు, చిరంజీవి, పవన్ కళ్యాణ్, సి. రామచంద్రయ్య, బత్యాల చెంగల్ రాయుడు, తిరుపతి మాజీ శాసన సభ్యులు వెంకట రమణ, కఠారి మోహన్ మీద దాడులు కు సూత్రదారి వైఎస్ రాజశేఖరరెడ్డి అన్న విషయం జగమెరిగిన సత్యం అని కాపు నేత కరెడ్ల దేవి పేర్కొన్నారు. కాపునేస్తంకు వంగవీటి మోహన రంగా, శ్రీకృష్ణ దేవరాయలు, కన్నెగంటి హనుమంతు, కోడి రామ్మూర్తి నాయుడు లలో ఒక్కరి పేరు పెట్టాలి అని శ్రీనివాస రావు కోరారు. నేరాలు, ఘోరాలు చేసిన వైఎస్ఆర్ పేరు కాపులకు, రాష్ట్రం కు అవమానం అని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ మహిళా ప్రెసిడెంట్ కరెడ్ల దేవి తెలిపారు.

బీజేపీ డోన్ నియోజక వర్గ కో-ఆర్డినేటర్‌గా వడ్డే మహారాజ్ ఎన్నిక

డోన్, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

బుధవారం రోటరీ క్లబ్ నందు భారతీయ జనతా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధు సమక్షం లో జరిగినటు వంటి ఎన్నికలో అత్యంత భారీ మెజారిటీ తో వడ్డే మహారాజ్‌ను నాయకులు ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని ఒక సామాన్య కార్యక్తగా 2014 లో మొదలైన ప్రస్థానం 2019 నుండి 2021 వరకు ప్యాపిలి మండల అధ్యక్షుడుగా 2022 నుండి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా మరియు జిల్లా కార్యదర్శి గా పని చేస్తున్నటు వంటి వడ్డే మహారాజ్ ను ఈ రోజు డోన్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గా ఎన్నుకోవటం పట్ల భారతీయ జనతా పార్టీ కష్ట పడిన వారికి తగిన గుర్తింపు ఇస్తుందని తెలియజేయబడింది అని ఇది ఒక నిదర్శనం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగన్న జిల్లా నాయకులు నిమ్మకాయల సుధాకర్ సందు వెంకట రమణ ఆర్మీ రామయ్య, కే. సి మద్దిలేటి, పట్టణ మరియు మండల అధ్యక్షులు సందు రాజశేఖర్, దామోదర్ నాయుడు, రవి కుమార్, హేమ సుందర్ రెడ్డి, ఆంజనేయులు, భరణి రమేష్, చంద్ర, రామచంద్ర నాయుడు , చల్ల శివ, శివరాజు, మల్లికార్జున, పోలా వెంకటేశ్వర్లు, నాగార్జున, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

కాకినాడలో జులై 8, 9, 10 తేదీలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు

ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్

కర్నూలు, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్) :

కాకినాడలో జులై 8,9,10 తేదీలలో జరుగుతున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక,రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన మరియు ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని వెలికితీయడానికి, అవినీతి అక్రమాల పైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థుల శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల దృష్టిని ఆలోచించి తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ప్రస్తుతం అధికారంలోకి రావడంతో విద్యార్థుల హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. డిగ్రీ ప్రవేశాలను ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్ విధానంలో కొనసాగించాలని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 5045 పోస్టులను భర్తీ చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. కాకినాడలో జరుగుతున్న శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈశ్వర్, మండల నాయకులు రాజు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్,నాయకులు దస్తగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రవణ్ శాస్త్రి సేవలు ప్రశంసనీయం

అవార్డు గ్రహీతను సన్మానించిన గౌతమి హై స్కూల్ యాజమాన్యం

నెక్కొండ, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

ఆధ్యాత్మిక ,వేద జ్యోతిష రంగాలలో నెక్కొండ కు చెందిన బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ,ప్రిన్సిపల్ కల్పనలు అన్నారు. ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ పేరెంట్, ఆత్మీయ మిత్రుడు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న న్యూఢిల్లీలో జరిగిన వేద జ్యోతిష్య సమ్మేళనంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రిన్సిపల్ ఆనంతుల కల్పన అధ్యక్షతన పాఠశాలలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కరస్పాండెంట్ అనంతల మురళీధర్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెషనల్ ఆస్ట్రాలజీ లో పీజీ పూర్తి చేసిన శ్రవణ్ రెండు దశాబ్దాలుగా వేదిక్ ఆస్ట్రాలజీలో పరిశీలనలు చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. ఢిల్లీ వేదికగా పాఠశాల పేరంటైన శ్రవణ్ అవార్డు అందుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, వారి సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రవణ్ శాస్త్రికి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

హాస్టల్ నిర్మాణంకు ప్రభుత్వం భూమి లేదు

కబ్జాలకు ఐతే ప్రభుత్వ భూమి ఉంది

దేవనకొండ, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

దేవనకొండ మండలం కుంకనూర్ గ్రామా రెవెన్యూ సర్వే నెంబర్ 591లో 6.59 సెంట్లు ప్రభుత్వ భూమి కలదు ఇందులో భూ కబ్జాదారులు ఈ ప్రభుత్వం భూమిని ఆక్రమించుకొని, సర్వే నెంబర్ 597 పట్టా గల నెంబర్ అడ్డు పెట్టుకొని 591 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిని పూర్తిగా ఆక్రమించుకున్నారని దళిత నాయకులు జిల్లెడుబుడకల చెన్నకేశవులుఆన్నారు వారు మాట్లాడుతూ గతంలోనే జిల్లా కల్లెకర్ గారు వచ్చి ఇది ప్రభుత్వ భూమి కావున పై సర్వే నెంబర్ గల భూమిని ఎవరైనా ఆక్రమిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కల్లెకర్ గారు, పై తెలిపిన సర్వే నెంబర్ లో బోర్డు నాటడం జరిగింది. ఐన కానీ కోట్ల విలువ చేసే భూమీని ఆక్రమించుకోవడం లో ఎల్లాంటి వెనకడుగు వేయకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వం భూమిని ఆక్రమించారు. కావున దేవనకొండ మండలం కుంకనూర్ గ్రామ రేవేన్యులో టర్నింగ్ నందు కబ్జా గురైన ప్రభుత్వ భూమిని రెవెన్యు అధికార్లు ఆధినం చేసుకొని ప్రభుత్వ మోడల్ స్కూల్, మరియు డాక్టార్ బి. ఆర్ అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయాలనీ స్థానిక ఎమ్మార్వో కి దళిత నాయకులు జిల్లా బుడకల చెన్నకేశవ గుమ్మరెళ్ళ ఆంజనేయ కుంకునూరు నాగరాజు రమేష్ రాజు హరి కొత్తపేట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ భావన సముదాయాలకు మలాథియన్ 25% దోమల నివారణకు పిచికారి..

దేవనకొండ, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

దేవనకొండ మండలం నందుగల హాస్టల్ కు జిల్లా మలేరియా ఆఫీస్ నుండి పర్యవేక్షణ వచ్చిన అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని తెర్నేకల్ గ్రామంలోని ఎస్ డబ్ల్యూ హాస్టల్ గర్ల్ బాయ్స్ హాస్టల్ కు అదే విధంగా దేవనకొండ లోపల కేజీబీవీ హాస్టల్స్ కు స్ప్రేయింగ్ చేయడం జరిగినది ఇందులో సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా పి హెచ్ సి సూపర్వైజర్స్ రంగస్వామి జయలక్ష్మి శ్రీధరు మరియు ఏఎన్ఎం ఎంఎల్హెచ్ హెచ్ పి మరియు ఆశలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ముఖ్య అతిథులు రాక

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

తూడి మెగా రెడ్డి వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు

రాకాసి లోకనాథ్ రెడ్డి వనపర్తి జెడ్పీ చైర్మన్

శ్రీరంగాపూర్/ వనపర్తి, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

శ్రీరంగాపురం మండల కేంద్రంలో సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి తూడి మెగా రెడ్డి వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు రాకాసి లోకనాథ్ రెడ్డి వనపర్తి జెడ్పీ చైర్మన్ విచ్చేస్తున్నారు. సమావేశానంతరం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మధ్యాహ్నం 12 గంటలకు శంకుస్థాపన, పూజా కార్యక్రమం ఉంటుంది. కావున శ్రీరంగాపూర్ మండలం ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయ గలరు అని మనవి.

రైతులకు బ్యాంకుల ద్వారా మంజూరు చేయాలి : పిక్కిలి వెంకటేశ్వర్లు

నందికొట్కూరు, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

నందికొట్కూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న రైతులకు బ్యాంకుల బ్యాంకుల ద్వారా ప్రభుత్వం రుణాలను మంజూరు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు బుధవారం డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఎక్కువ శాతం రైతులు భూమి మీద ఆధారపడి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు పండగ రైతులు తీవ్రస్థాలు నష్టపోతున్నారని నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర అప్పులు తెచ్చుకుని అధిక వడ్డీలు కట్టలేక పిల్లలకు చదువులు ఫీజులు కట్టలేక పిల్లలను పై చదువులు చదివించలేక ఆడపిల్లల చదువులు మధ్యలోనే ఆవేసి పెళ్లిళ్లు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు . అంతేకాక వరకట్నం కోసమని ఉన్న పొలాలు అమ్ముకొని ఆడపిల్లలకు కట్న కానుకలుగా ఇస్తున్నారని ఆయన అన్నారు. అందువలన ప్రభుత్వం రైతులకు అండగా ఉండి రైతుల నష్టపోకుండా ఆర్థిక భరోసా ఇవ్వాలని అదేవిధంగా ట్రాక్టర్లకు సబ్సిడీ ద్వారా యంత్ర పరికరాలలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన నంద్యాల ఎంపీ డాక్టర్. బైరెడ్డి శబరి

ఢిల్లీ, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో బుధవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్. బైరెడ్డి శబరి, ఆమె భర్త డాక్టర్. శివ చరణ్ రెడ్డి, కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆయన భార్య బైరెడ్డి భారతమ్మ, తమ్ముడు బైరెడ్డి విష్ణు వర్ధన్ రెడ్డి, కూతురు బైరెడ్డి శర్వాణిలు మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్న వయస్సులో నంద్యాల ఎంపీగా విజయం సాధించిన బైరెడ్డి శబరిని రాష్ట్రపతి ముర్ము అభినందించారు.

తెలుగు రాజుని పరమర్శించిన వనపర్తి జిల్లా అధ్యక్షులు

శ్రీరంగాపూర్ /వనపర్తి, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్):-

శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన తెలుగు రాజు కూతురు బిందూ అమ్మాయి గత కొన్ని రోజుల క్రితం పాము కాటు వల్ల హైదరాబాద్ లోని నిలోఫర్ హాస్పిటల్లో వైద్యం తీసుకుంటూ నిన్న ఉదయం హఠాత్తుగా మరణించడం జరిగింది నేడు ఇంటికి వెళ్లి అమ్మాయి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శ్రీ రంగాపురం జెడ్పీటీసీ మరియు డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ వారు మాట్లాడుతూ గత 3 రోజులుగా అమ్మాయి ఆరోగ్యం గురించి ఫోన్ ద్వారా అడిగి తెలుసుకుంటే బాగుంది అన్నారు. హఠాత్తుగా నిన్న ఉదయం ఫోన్ చేసి చనిపోయిందని చెప్తే ఎంతో బాధకు లోనయ్యాను అని అన్నారు. వారి కుటుంబానికి నేను మరియు కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడూ అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు విష్ణు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవింద్,మండల రైతు కమిటీ అధ్యక్షులు రాముడు,పట్టణ కాంగ్రెస్ నాయకులు మద్దిలేటి, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । జూన్ । 27 । 2024

ప్రధాన రహదారిపై గుంత పొంచి ఉన్న ప్రమాదం

నందికొట్కూరు, జూన్ 26 (పీపుల్స్ మోటివేషన్) :

నందికొట్కూరు పట్టణం నుంచి వీపనగండ్ల మిడుతూరు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి భారతి గోడౌన్ వద్ద ఉన్న గుంత ప్రమాదకరంగా మారిందని వాహనదారులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి కావడంతో ప్రధాన రహదారి కావడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని వాహనాదారులు భయాందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

వ్యవసాయ అనుబంధ రంగాలు బలపడాలి

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలి

ఉపాధిరంగాలుగా బలోపేతం చేయాలి

న్యూఢిల్లీ,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. తెలంగాణలో ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇంకా అవి అమల్లోకి రాలేదు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది.

మా కార్యాలయాలు కూల్చేయబోతున్నారు

హైకోర్టులో వైకాపా పిటిషన్

అమరావతి,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

రాష్ట్రంలో తమ పార్టీ కార్యాలయాలు కూల్చివేయబోతున్నారంటూ ఏపీ హైకోర్టులో వైకాపా నేతలు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. కార్యాలయాల కూల్చివేతకు రంగం సిద్ధమైందని పిటిషనర్ తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు తీసుకున్న తర్వాత కోర్టుకు సమాచారం ఇస్తానని ప్రభుత్వం తరఫు న్యాయవాది చెప్పారు. తాము ఇప్పటికిప్పుడు కూల్చివేయబోవడం లేదని ప్రభుత్వ న్యాయవాది స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిర్మించడంతో నోటీసులు మాత్రమే ఇచ్చామన్నారు. దీంతో కేసు విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. అప్పటి వరకు స్టేటస్ కో పాటించాలని ఆదేశించింది.

జిఎడిలో రిపోర్ట్ చేసిన ఆ ఇద్దరు కలెక్టర్లు

అమరావతి,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

గత వైసీపీ ప్రభుత్వంతో అంటకాగారన్న ఆరోపణల నేపథ్యంలో పలువురు అధికారులపై చంద్రబాబు సర్కార్ వరసగా బదిలీ వేటు వేస్తోంది. ఈ క్రమంలో కొందరిని జిఎడికి అటాచ్ చేసింది. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకూ ఈ బదిలీలు జరుగుతున్నాయి. తాజాగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత, గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పై బుధవారం రోజున బదిలీ వేటు పడింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్లు జీఏడీలో రిపోర్టు చేశారు.

కేంద్రమంత్రి గడ్కరీతో సీఎం రేవంత్ భేటీ



మంత్రులతో కలసి పలు అంశాలప చర్చ

రోడ్ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్

ఆర్ఆర్ఆర్ సహా అనేక ప్రాజెక్టులను క్లియర్ చేయాలని వినతి

న్యూఢిల్లీ,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

రీజనల్ రింగ్ రోడ్డు సహా తెలంగాణలో రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని సెం రేవంత్ రెడ్డి కేందరమంత్రి నితన్ గడ్కరిని కోరారు. అనేక ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరగా క్లియర్ చేయాలని కోరారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బుధవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన అంశాలను మీడియాకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ క్రమంలో ఆర్ఆర్ఆర్ పై తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. తెలంగాణకు కావాల్సిన రోడ్ల నెట్‌వర్క్‌కు కావాల్సిన అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణలో రోడ్డు నెట్‌వర్క్ విస్తరణ పైన సుదీర్ఘంగా నితిన్ గడ్కరీతో చర్చించామని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టే అంశంపై చర్చించామన్నారు. విజయవాడ రోడ్డును ఆరు లైన్లుగా మారుస్తామని ప్రకటించారు. హైదరాబాద్ కల్వకుర్తి రోడ్డుపై చర్చించామన్నారు. వారం రోజుల్లో అన్ని శాఖలతో కలిపి మరో సమావేశం పెడతామని తెలిపారు. అన్ని శాఖల నుంచి ఒకేసారి క్లియరెన్స్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ÷ఖజనల్ రింగ్ రోడ్డుపై లోతుగా చర్చించామని.. వారు దానికి అంగీకరించారని వివరించారు. విజయవాడ – హైదరాబాద్ రోడ్డుకు టెండర్లను పిలిచేందుకు అంగీకరించారని చెప్పారు. హైదరాబాద్ – కల్వకుర్తి రోడ్లు, ఇతర రోడ్లపై చర్చ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన అన్ని సహాయక సదుపాయాలు కలిపిస్తామని నితిన్ గడ్కారీకి చెప్పామని అన్నారు. వారం రోజుల్లో హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో అన్నిశాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తున్న నితిన్ గడ్కారీకి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో పలు విషయాలపై చర్చించామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రోడ్లు, భూ సమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించలేదని మండిపడ్డారు. హైదరాబాద్, అమరావతి రెండు రాజధానుల మధ్య ఆరు లైన్ల రోడ్డు నిర్మిస్తున్నామని … రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. అలాగే ఎక్స్‌ప్రెస్‌వే కూడా నిర్మిస్తామని చెప్పారు. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తామన్నారు. ఎన్నికలు అయిపోయాయి, రాజకీయాలు పక్కనపెట్టి అభివృద్ధి కోసం పని చేస్తామని స్పష్టం చేశారు. చాలా రోడ్ల సమస్యలపైన ఈరోజు క్లారిటీ వచ్చిందన్నారు. ఉప్పల్ ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్‌ను ఏడాదిన్నరలో పూర్తి చేస్తామని వివరించారు. తెలంగాణ అభివృద్ధి మాత్రమే ముఖ్యమని.. తమ మధ్య ఎలాంటి రాజకీయాలు లేవని, అందరం బాగానే ఉన్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

జిహెచ్ఎంసిలో కంటోన్మెంట్ విలీనం

కేంద్రానికి తెలియచేసిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)లో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కంటోన్మెంట్ బోర్డుల పరిధిలోని ప్రాంతాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసే అంశంపై కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి ఎ.గిరిధర్ న్యూఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులతో మంగళవారం వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బ్రిటిష్ పాలన నుంచి దేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర మంత్రి గిరిధర్‌ఈ సందర్భంగా తెలిపారు. అందువల్ల విలీన పక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్రాలను కోరారు. ఇందుకు స్పందించిన సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ.. కేంద్ర ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమ్మతి తెలిపిందని వివరించారు. కంటోన్మెంట్ పరిధి నుంచి సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలు(సివిల్ ఏరియా) తొలగింపు విధివిధానాల ఖరారుకు కేంద్రం ఏర్పాటుచేసిన కమిటీ రాష్ట్ర ప్రభుత్వంతో ఇంకా చర్చించలేదని తెలిపారు. విలీన పక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో కలిసి పని చేస్తున్నదని చెప్పారు. మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, మున్సిపల్, కంటోన్మెంట్ బోర్డు అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

విఖాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయండి

కేంద్రమంత్రి కుమారస్వామికి బిజెపి ఎంపిల వినతి

న్యూఢిల్లీ,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అంశంపై కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖమంత్రి కుమారస్వామిని దిల్లీలో బుధవారం ఏపీ భాజపా ఎంపీలు కలిశారు. రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి నేతృత్వంలో కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్‌లు.. కుమారస్వామితో సమావేశమై చర్చించారు. విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని కోరుతూ ఈ సందర్భంగా వినతిపత్రం సమర్పించారు. స్టీల్ ప్లాంట్‌ను లాభాలబాట పట్టించే అంశాలపై చర్చించారు. అందుకు సంబంధించిన ప్రణాళికను కేంద్ర మంత్రికి వివరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వ వైభవం తేవాలని కోరారు. భాజపా ఎంపీలు చెప్పిన అంశాలపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి.. మరోసారి సమావేశమవుదామని తెలిపారు.

అది పులి కాదు..అడవి పిల్లి

హైదరాబాద్,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

శంషాబాద్ మండలం ఘాన్సీమియాగూడలో ఆపరేషన్ చిరుతలో ట్విస్ట్.. అది పులి కాదు.. అడవి పిల్లి అని అటవీశాఖ అధికారులు వెల్లడించారు. గత శనివారం అర్ధరాత్రి ఘన్సిమియాగూడ పరిసరాల్లో రెండు లేగ దూడలు, ఓ కుక్కపై చిరుత దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. ఆదివారం రాత్రి శంకరపురం గ్రామంలోని ఐఎంటీ కాలేజీ సమీపంలో తిరుగుతుండగా అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు సోమవారం ఐదు ట్రాప్ కెమెరాలు, బోన్లు ఏర్పాటు చేశారు. చిరుతను పట్టుకునేందుకు ఆపరేషన్ చేపట్టారు.

రోడ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

అలా చేయలేనప్పుడు టోల్ వసూలు చేయరాదు

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

టోల్ ఛార్జీల వసూలు గురించి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్లు సరిగా నిర్వహించలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు సూచించారు. గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ఎ÷–లాజాల వద్ద రద్దీ.. ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మీరు మంచి సేవలు అందించలేనప్పుడు టోల్ ఛార్జీ వసూలు చేయొద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించరు. చాలామంది ఇప్పటికే సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. కాబట్టి మంచి రోడ్లు అందివ్వలేనప్పుడు టోల్ వసూలు చేయకూడదు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్లపై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయకులుగా మేం ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది‘ అని గడ్కరీ అన్నారు. టోల్ ప్లాజాల వద్ద ఆలస్యం కాకుండా చూడాలని నేషనల్ హైవే ఫీల్డ్ ఆఫీసర్లకు సూచించారు. శాటిలైట్ ఆధారిత టోల్ ఛార్జీల వసూలు విధానాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించనున్నట్లు గడ్కరీ తెలిపారు. తొలి దశలో 5 వేల కిలోమీటర్ల రహదారులపై ఈ టోల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తొలుత కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అనుమతిస్తారు. టోల్ వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్‌ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే వాహనాలు టోల్ ఎ÷–లాజాల వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. దశలవారీగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి రూ.10వేల కోట్లు అదనపు ఆదాయం సమకూరనుందని గడ్కరీ తెలిపారు.

ప్రజ్వల్ రేవణ్ణకు చుక్కెదురు

బెంగళూరు,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

లైంగిక దాడుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ, జేడీ(ఎస్) బహిష్కృత నేత ప్రజ్వల్ రేవణ్ణకు చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన బెయిల్ అభ్యర్థనను ఈ కేసును విచారిస్తున్న ప్రత్యేక ప్రజా ప్రాతినిధ్య కోర్టు బుధవారంనాడు తోసిపుచ్చింది. హోలెనరసిపుర పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో ప్రజ్వల్, ఆయన తండ్రి హెచ్‌డీ రేవణ్ణ నిందితులుగా ఉన్నారు. లైంగిక నేరాల కేసులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) కస్టడీలో ప్రస్తుతం ప్రజ్వల్ ఉన్నారు. ప్రజ్వల్ రేవణ్ణ ప్రమేయం ఉన్నట్టు చెబుతున్న లైంగిక దాడుల వీడియోలు 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు వెలుగులోకి రావడం ఒక్కసారిగా సంచలనమైంది. దీనిపై కర్ణాటక ప్రభుత్వం 'సిట్'ను ఏర్పాటు చేయగా, అప్పటికే జర్మనీ పారిపోయిన ప్రజ్వల్ సిట్ చర్యలతో దిగొచ్చారు. సిట్ విజ్ఞప్తితో బ్లూ కార్నర్ నోటీసును ఇంటర్‌పోల్ జారీ చేసింది. ఈ క్రమలో మే 31న విచారణ కోసం జర్మనీ నుంచి తిరిగొచ్చిన ప్రజ్వల్‌ను సిట్ అదుపులోనికి తీసుకుంది. కాగా, పలువురు మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలపై ప్రజ్వల్ రేవణ్ణ సోదరుడు సూరజ్ రేవణ్ణను కూడా పోలీసులు గత శనివారం అరెస్టు చేశారు.

సింపుల్ గవర్నమెంట్.. ఎఫెక్టివ్ గవర్నెన్స్

కుప్పంలో సహా జిల్లాలో అభివృద్ధి పనుల అమలు

పేదరిక నిర్మూలన కుప్పం నుంచే ప్రారంభం

రెండోరోజు కొనసాగిన సిఎం చంద్రబాబు పర్యటన

ప్రజల నుంచి వినతులు స్వీకరణ..అధికారులకు దిశానిర్దేశం

చిత్తూరు,జూన్26(పీపుల్స్ మోటివేషన్) :

సింపుల్ గవర్నమెంట్.. ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానం అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.. రానున్న రోజుల్లో కుప్పంలో సహా జిల్లాలో అభివృద్ధి పనుల అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని తన సొంత నియోజకవర్గం కుప్పం పర్యటనలో కీలక వ్యాఖ్యలు చేశారు సింపుల్ గవర్నమెంట్.. ఎఫెక్టివ్ గవర్నెన్స్ నా విధానమన్న ఆయన.. సాయంత్రం 6 గంటల తరువాత మంత్రులు సమావేశాలు పెట్టకండని చెప్పాను అన్నారు.. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్ లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండబోవు అన్నారు.. ఇక, అధికారులు ఫిజికల్.. వర్చ్యువల్ పని విధానాలకు సిద్ధపడాలని సూచించారు. కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.. మరోవైపు.. కుప్పంలో రౌడీయిజం, హింసం, గంజాయి, అక్రమాలు కనిపించకూడదు అని స్పష్టం చేశారు.. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తేవేయండి అన్నారు.. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నుండే శ్రీకారం చుట్టనున్నట్టు వెల్లడించారు. మరోవైపు.. కుప్పంలో సీఎం చంద్రబాబు పర్యటన ముగిసింది.. పీఈఎస్ మెడికల్ కళాశాలలో పార్టీ శ్రేణుల సమావేశం అనంతరం.. రెండు రోజుల కుప్పం పర్యటన ముగించుకొని ప్రత్యేక హెలికాప్టర్‌లో బెంగళూరు బయల్దేరి వెళ్లారు సీఎం చంద్రబాబ నాయుడు. సీఎం చంద్రబాబు కుప్పం పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్న ప్రజలు.. తమ సమస్యలను సీఎంకు వివరించారు. వినతులను సీఎం అందరి నుంచి స్వయంగా తీసుకుని పరిశీలించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అధికారులను ఆయన ఆదేశించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మీరు పడ్డ కష్టాలన్నీ నాకు గుర్తున్నాయిమీ ఆత్మస్థైర్యం ముందు నాటి ప్రభుత్వ కుట్రలు పని చేయలేదుపార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులిచ్చే బాధ్యత నాది-కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కష్టపడి పని చేసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీని బలహీన పరచాలనుకున్న నాటి ప్రభుత్వ కుట్రలు నేతలు, కార్యకర్తల ఆత్మస్థైర్యం ముందు పని చేయలేదన్నారు. కుప్పం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు బుధవారం సమావేశమయ్యారు. గత ఐదేళ్ల పనితీరును, ఎన్నికల్లో అవలంభించిన విధానాలపై చంద్రబాబు సమీక్షించారు. 2029 ఎన్నికలకు ఏ ప్రణాళికతో పనిచేయాలో నేతలు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం వారిని ఉద్దేశించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....8సార్లు నేను కుప్పం నుండి ఎమ్మెల్యేగా గెలిచాను...గత ఐదేళ్లలో పాలనలో జరిగినంత హింస, దాడులు, దారుణాలు ఏనాడూ చూడలేదు. నన్ను నైతికంగా దెబ్బతీయాలని చూశారు...స్థానిక నేతలు, కార్యకర్తలపై దాడులు చేసి, ప్రలోభాలకు గురిచేసి నాయకత్వాన్ని దెబ్బతీయాలని చూశారు. అయినా వారి ఎత్తులు సాగలేదు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నేను జిల్లా పర్యటనకు వస్తే జీవో-1 తెచ్చి రాకుండా అడ్డుకున్నారు... నిరసన తెలిపిన కార్యకర్తలపైనా అక్రమ కేసులు బనాయించారు. అక్రమంగా 10 మందిని అరెస్టు చేసి 30 రోజుల పాటు జైల్లో పెట్టారు. ఇలా ఒకటని కాదు...అన్ని విధాలుగా ప్రయత్నించి కుప్పంలో టీడీపీని దెబ్బకొట్టాలని చూశారు. వాటన్నింటిని తట్టుకుని మీరు పని చేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నాటి ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చులేదు. సామాన్య కార్యకర్తలను మంత్రులు, ఎంపీలను చేసిన చరిత్ర టీడీపీది 'నాపై రెండు గురుతర బాధ్యతలున్నాయి. ఒకటి కుప్పంను దేశంలోనే నెంబర్ -1 నియోజకవర్గంగా అభివృద్ధి వైపు తీసుకెళ్లడం...రెండు కుప్పంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులు ఇవ్వడం. మీరంతా ప్రజలతో మమేకమై బాగుండాలి...గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మీరు కూడా చేయొద్దు. గత ప్రభుత్వానికి...మన ప్రభుత్వానికి మధ్య మార్పు ప్రజలకు కనిపించాలి. మనమంతా క్రమశిక్షణ, బాధ్యతతో ఉండాలి. బాగా పని చేస్తే ఏ స్థాయి నాయకుడు అయినా...వారి ఇంటకి వెళ్లి నేనే అభినందనలు తెలుపుతా. నా చుట్టూ తిరగకుండా పార్టీపై దృష్టి పెట్టాలి. సామాన్య కార్యకర్తలను ఎంపీలు, మంత్రులుగా చేసిన చరిత్ర మన టీడీపీకి ఉంది. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే పూచి నాది.' అని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

గురుకులాల్లో భర్తీలు చేపట్టండి

గాంధీభవన్ ముట్టడించిన అభ్యర్థులు

మద్దతు ప్రకటించిన ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

గురుకులాల్లో ఉద్యోగాల భర్తీ డిసెండింగ్ ఆర్డర్‌లో చేపట్టాలని గురుకుల అభ్యర్థులు బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి నివాసంతో పాటు పెద్దమ్మ గుడి వద్ద భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేసారు. అక్కడ్నుంచి నాంపల్లిలోని గాంధీ భవన్‌కు చేరుకున్నారు. డిసెండింగ్ ఆర్డర్‌లో ఉద్యోగాల భర్తీ చేపట్టి, తమకు న్యాయం చేయాలని గాంధీభవన్ గేటు వద్ద నిరసనకు దిగారు. వి వాంట్ జస్టిస్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. గాంధీ భవన్‌ను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తున్న గురుకుల అభ్యర్థులను పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. గురుకుల అభ్యర్థుల నిరసనకు ఎమ్మెల్యే హరీష్ రావు మద్దతు ప్రకటించారు. అభ్యర్థుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని మాజీ మంత్రి గుర్తు చేశారు. రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం అని హరీశ్‌రావు అన్నారు. మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయమని హరీశ్‌రావు పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని మాజీ మంత్రి గుర్తు చేశారు. గురుకులాల్లో టీచర్ల కొరత లేకుండా చేసి, విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో 9210 టీచర్ పోస్టుల భర్తీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నిరుద్యోగులకు నష్టం జరగకుండా ఉండాలని, ఒక్క పోస్ట్ కూడా మిగిలిపోవద్దనే లక్ష్యంతో ఉన్నత హోదా పోస్టుల నుండి ప్రారంభించి కింది స్థాయి పోస్టుల వరకు ఫలితాలు వెల్లడించి భర్తీ చేయాలని నిర్ణయించింది. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ఒకే అభ్యర్థికి ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం జరిగింది. దీనివల్ల దాదాపు 2500 పైగా టీచర్ పోస్టులు మిగిలిపోయి, అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పోస్టులు బ్యాక్‌లాగ్ అవ్వకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పోస్టులు భర్తీ చేసి, అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కెటిఆర్ పరామర్శ

హైదరాబాద్,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బుధవారం పరామర్శించారు. ఆయన సతీమణి మృతితో విషాదంలో ఉన్న సత్యం కుటుంబాన్ని పరామర్శించి కేటీఆర్ ఓదార్చారు. ఆల్వాల్‌లోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకొని రూపాదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కేటీఆర్ వెంట కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు. కాగా.. ఎమ్మెల్యే సత్యం భార్య రూపాదేవి వారం క్రితం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆమెకు గైనిక్ సమస్యలు ఉన్నాయని, కడుపునొప్పి తట్టుకోలేకే బలవన్మరణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే సత్యం, రూపాదేవిలది ప్రేమ వివాహం. బీఎల్, బీఈడీ పూర్తిచేసిన ఆమె.. ప్రభుత్వ టీచర్‌గా ఉద్యోగం సాధించారు.

చిరుత సంచారంతో అప్రమత్తంగా ఉండాలి

గ్రామాల ప్రజలకు కలెక్టర్ శ్రీనివాసులు హెచ్చరిక

నంద్యాల,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

మహానంది, రుద్రవరం, సిరివెళ్ల అటవీ పరిసర ప్రాంతాల్లో చిరుతపులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు సూచించారు. మూడ్రోజులపాటు సమీప గ్రామాల్లో దండోరా వేయించాలని తహసీల్దార్లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సిరివెళ్ల మండలం పచ్చర్ల సమీపంలో మంగళవారం కట్టెల కోసం వెళ్లిన మహిళపై దాడి చేసి చిరుతపులి చంపిన నేపథ్యంలో కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేశారు. అటవీ చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉన్న ఉద్యోగులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ పులుల సంచారంపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పచ్చర్ల సమీపంలో చిరుతపులి కోసం అటవీ సిబ్బంది వేట మె?దలుపెట్టారు. ప్రత్యేక సీసీ కెమెరాలు, బోన్ ఏర్పాటు చేసి పులిని బంధించేందుకు రంగంలోకి దిగారు.

ఒకటి రెండు రోజుల్లోనే పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి

సచివాలయ ఉద్యోగులంతా పింఛన్ల పంపిణీలో పాల్గొనాలి

ఊరికి దూరంగా కట్టిన సచివాలయాల మీద నివేదిక ఇవ్వండి

రాజీనామా చేసినా సెల్‌ఫోన్లు, సిమ్ కార్డుల స్వాధీనం చేయని వారిపై చర్యలు

సచివాలయాలు, పంచాయితీల మధ్య సమన్వయ లోపాన్ని సవరించాలి

అధికారులతో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సమీ

అమరావతి,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

జూలై ఒకటోతేదీన జరిగే పింఛన్ల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగడానికి వీల్లేదని గ్రామ, వార్డు సచివాలయ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన వెంటనే ఆ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులంతా పింఛన్ల పంపిణీలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటిదాక లక్షా 9వేల మంది వాలంటీర్లు రాజీనామా చేశారు సరే.. రాజీనామా చేసి కూడా సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు స్వాధీనం చేయని వారి సంగతేంటని ప్రశ్నించారు. అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాలాచోట్ల గ్రామ, వార్డు సచివాలయ భవనాలు ఊరికి దూరంగా, ప్రజలకు ఏవిధంగానూ అందుబాటులో లేకుండా ఉండటంతో అవన్నీ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని, అలాంటి వాటిపై వెంటనే సమగ్ర నివేదిక ఇవ్వాలని మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి అధికారులను కోరారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యోగులందరి సెలవుల మంజూరుపై ఒక కచ్చితమైన విధానాన్ని రూపొందించాలని చెప్పారు. సచివాలయాలు జారీ చేసే సర్టిఫికెట్లు, ఇతర సర్వీసు పత్రాలపై పాత లోగోలు లేకుండా జాగ్రత్త పడాలని ఈ విషయంలో ఎక్కడైనా అలసత్వం వహించినట్టు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే సచివాలయ భవనాల మీద గత ప్రభుత్వ లోగోలు, ఫోటోలు తొలగించి వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రామ సచివాలయాలకు, పంచాయితీలకు మధ్య సమన్వయం లేదని మంత్రి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల ప్రకారం ఇతర శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులను సైతం సంప్రదించి అవసరమైతే ఒక కమిటీ వేసుకుని సమన్వయాన్ని సాధించాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయాల రోజు వారి వ్యవహారాలను పరిశీలించేలా మండల స్థాయిలోనే ఒక అధికారికి బాధ్యతలు అప్పజెప్పే దిశగా కూడా ఆలోచనలు చేయాలని మంత్రి ఆదేశించారు. రక్త హీనత, పోషక ఆహార లోపం, బడి బయటి పిల్లలు, పాఠశాలల్లో మౌలిక వసతులు వంటి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి పెట్టి పురోగతి సాధించాలని కూడా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ, వార్డు సచివాలయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ , ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదీన్, డైరెక్టర్ శివప్రసాద్ రాష్ట్రంలోని సచివాలయాల ప్రస్తుత పరిస్థితి మీద రూపొందించిన సమగ్ర సమాచార నివేదికను మంత్రికి సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డా. అభిశేక్ గౌడ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ అంటే..గోద్రా అంటాం: విహెచ్

హైదరాబాద్,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

ఎమర్జెన్సీ కనిపించిన వాళ్లకి గోద్రా కనిపించలేదా? అని టీపీసీసీ మాజీ చీఫ్ వి.హనుమంతరావు ప్రశ్నించారు. ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించిందని కొనియాడారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. ఆమె దేశానికి ఏం తక్కువ చేసిందని బీజేపీ నేతలు విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఎమ్జగ్గ÷న్సీ గూర్చి మాట్లాడితే తాము గోద్రా గురించి మాట్లాడుతామని హెచ్చరించారు. బీజేపీ నేతలు ఎమ్జగ్గ÷న్సీ భాష మాట్లాడితే తాము గోద్రా భాష మాట్లాడతామని వీహెచ్ వార్నింగ్ ఇచ్చారు.

ఎన్నికల పక్రియకు విఘాతం కలిగిస్తే శిక్ష తప్పదు

పిన్నెల్లి అరెస్ట్‌పై ఈసీఐ వ్యాఖ్యలు

అమరావతి,జూన్26(పీపుల్స్ మోటివేషన్):



ఎన్నికల పక్రియకు విఘాతం కల్పించే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని భారత ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇందుకు మాచర్ల మాజీ శాసన సభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఉదంతమే నిదర్శమని తెలిపింది. ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనకు సంబందించి ముందస్తు బెయిల్ పిటిషన్ను నేడు ఏపీ హైకోర్టు కొట్టి వేయడంతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు చేసిన సందర్భంగా భారత ఎన్నికల సంఘం స్పందించింది. రాజ్యాంగ బద్దంగా ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించే విషయంలో భవిష్యత్తులో ఇంక ఎవరూ ఇటువంటి దుశ్చర్యలకు సాహసం చేయరనే ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. ఈవీఎం డ్యామేజ్‌కు కారణమైన ఎమ్మెల్యేను అరెస్టు చేయడంతో ఈసీఐ ఆదర్శప్రాయమైన చర్యకు తార్కిక ముగింపు లభించింది. హోదాతో సంబంధం లేకుండా ఎవరూ చట్టానికి అతీతులు కాదనే సూత్రాన్ని ఇది బలపరుస్తుంది. ఇఅఎ ఎన్నికల పక్రియను పరిరక్షించడానికి కట్టుబడి ఉంది మరియు ప్రజాస్వామ్యాన్ని బెదిరించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవటం ఎంతో ఆవశ్యకం. ఈవీఎంలను డ్యామేజ్ చేసిన వారిని అరెస్టు చేయడం అనేది ఎన్నికల సమగ్రతను కాపాడుకోవడంలో ఇఅఎ యొక్క అంకితభావానికి ఒక నిర్దిష్ట ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 13 వ తేదీన జరిగిన ఎన్నికల సందర్భంగా మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలోని రెంటచింతల మండలోని పాల్వాయి గేటు పోలింగ్ స్టేషన్ నెం.202 లో అప్పటి సిట్టింగ్ ఎమ్మెల్యే పి.రామకృష్ణారెడ్డి ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనను భారత ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. శాసనసభలో సిట్టింగ్ సభ్యుడు (ఎమ్మెల్యే) ఉద్దేశపూర్వకంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) ధ్వంసం చేయడం నేరపూరిత చర్యగా మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య పక్రియపై జరిగిన ఘోరమైన దాడిగా కూడా ఇఅఎ పరిగణించింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛాయుతమైన మరియు న్యాయమైన ఎన్నికలను నిర్వహించడానికి ఈవీఎంలు మూల స్తంభాలు. అటువంటి ఈవీఎంలను పాడు చేయడం వల్ల ఎన్నికల పక్రియ యొక్క సమగ్రత దెబ్బతింటుంది, ఓటర్లు ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉంది మరియు ఎన్నికల ఫలితాల చట్టబద్ధతపై సందేహాన్ని కలిగిస్తుంది. దేశంలో ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించాల్సిన భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఈ సంఘటనను చాలా తీవ్రంగా పరిగణించింది మరియు ఆదర్శప్రాయమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వీడియో ఫుటేజ్ లను పరిశీలించిన తర్వాత, ఎమ్మెల్యేను తక్షణమే అరెస్టు చేయాలని మే 21న ఈసీఐ ఆదేశించింది. ఈ సందర్భంగా మాచర్ల మాజీ సిట్టింగ్ ఎమ్మెల్యే పై పోలీసులు కేసు నమోదు చేశారు. నమోదైన ఈ కేసు నుండి తప్పించుకునేందుకు నిందితులు ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టులో పిటిషనను దాఖలు చేయడం జరిగింది. ఏపీ హైకోర్టు నేడు ఆ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయంతో ఈవీఎంల ధ్వంసానికి పాల్పడిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలీసులు నేడు అరెస్టు చేయడం జరిగింది.

బలరామ్ జాఖడ్ తరవాత బిర్లా

వరుసగా రెండోసారి స్పీకర్‌గా ఎన్నిక

స్కూల్ స్థాయినుంచి రాజకీయాలంటే మక్కువ

న్యూఢిల్లీ,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

రాజస్థాన్‌కు చెందిన బలరామ్ జాఖర్ వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన తొమ్మిదిన్నరేళ్లకు పైగా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. మొదటి పదవీకాలం 22 జనవరి 1980 నుండి 15 జనవరి 1985 వరకు పూర్తి చేశారు. దీని తరువాత, మళ్లీ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 16 జనవరి 1985 నుండి 18 డిసెంబర్ 1989 వరకు స్పీకర్‌గా కొనసాగారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌తోపాటు ఇతర ప్రాంతాలకు గవర్నర్‌గా కూడా పనిచేశారు. ఇక అంతకు ముందు తెలుగు వారైన నీలం సంజీవ్ రెడ్డి, జీఎంసీ బాలయోగి కూడా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసినప్పటికీ, పదవీ కాలానికి మధ్య కొన్ని సంవత్సరాల గ్యాప్ వచ్చింది. అయితే ఓం బిర్లా గత 5 సంవత్సరాలుగా లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. తాజాగా మరోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. దీంతో బలరామ్ జాఖర్ రికార్డును బ్రేక్ చేశారు.ఓం బిర్లా పాఠశాల దశ నుండే రాజకీయాలను ప్రారంభించారు. 1978-79లో మల్టీపర్పస్ స్కూల్ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు. దీని తర్వాత, కామర్స్ కాలేజీలో విద్యార్థి సంఘం ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన బిర్లా, 1987 నుండి 1991 వరకు భారతీయ జనతా యువ మోర్చా కోట అధ్యక్షుడిగా ఉన్నారు. 1987 నుండి 1995 వరకు అతను కోటా కో-ఆపరేటివ్ కన్స్యూమర్ హోల్‌సేల్ భండార్ లిమిటెడ్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. 1993 నుండి 1997 వరకు ఃఏజఓ రాష్ట్ర అధ్యక్షుడిగా, 1997 నుండి 2003 వరకు జాతీయ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. ఓం బిర్లా రాజస్థాన్‌లోని కోటా-బండి లోక్‌సభ స్థానం నుంచి ఆయన మూడోసారి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించారు. బీజేపీపై తిరుగుబాటు చేసి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే ప్రహ్లాద్ గుంజన్‌పై 41,974 ఓట్ల తేడాతో విజయం సాధించి వరుసగా మూడోసారి పార్లమెంట్‌కు చేరుకున్నారు. ఆర్ఎస్ఎస్ కంచుకోటగా భావించే కోటా ఎన్నికల నియోజకవర్గంలో బీజేపీ మళ్లీ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు పట్టం కట్టింది. కోటాలో వైద్య దావూడియాల్ జోషి తర్వాత మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లోనూ, మూడుసార్లు లోక్‌సభ ఎన్నికల్లోనూ గెలిచిన తొలి నాయకుడు కావడం విశేషం. 2003 నుంచి ఓం బిర్లా ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. 2003లో తొలిసారిగా కోటాలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. 2008లో కోటా సౌత్ స్థానం నుంచి కాంగ్రెస్ నేత శాంతి ధరివాల్‌పై విజయం సాధించారు. 2013లో కోటా సౌత్ స్థానం నుంచి మూడోసారి గెలుపొందారు. 2014లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అంటే 2019, 2024లో విజయమే రుచి చూశారు. 2019లో బీజేపీ ఆయనను స్పీకర్‌గా చేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. సుదీర్ఘ పార్లమెంటరీ అనుభవం లేకపోయినా ఓం బిర్లా సభను నడిపిన తీరు ప్రశంసనీయం. ఈ క్రమంలోనే ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్‌గా రెండవసారి ఎన్నికయ్యారు. ఓం బిర్లా కొత్త, పాత పార్లమెంటు భవనాల్లో పనిచేసిన రికార్డు ఉన్న మొదటి ఓం బిర్లా 1962 నవంబర్ 23న రాజస్థాన్‌లోని కోటాలో జన్మించారు. అతని తండ్రి పేరు శ్రీకృష్ణ బిర్లా, తల్లి పేరు శకుంతలా దేవి. మార్చి 11, 1991న అతను డాక్టర్ అమితా బిర్లాను వివాహం చేసుకున్నారు. వీరికి ఆకాంక్ష, అంజలి బిర్లా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఓం బిర్లా విద్యాభ్యాసం విషయానికి వస్తే, అతను 1986లో మహర్షి దయానంద్ సరస్వతి విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ పూర్తి చేశారు. బిర్లా మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. అతని తండ్రి శ్రీ కృష్ణ బిర్లా రాష్ట్ర పన్ను శాఖలో ప్రభుత్వ ఉద్యోగి. తల్లి శకుంతలా దేవి గృహిణి. బిర్లాకు 6 మంది సోదరులు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. అతని ఇద్దరు అన్నలు రాజేష్ కృష్ణ బిర్లా, హరికృష్ణ బిర్లా సహకార బోర్డు ఛైర్మన్‌గా పని చేశారు. బిర్లా భార్య అమిత బిర్లా వృత్తిరీత్యా ప్రభుత్వ వైద్యురాలు. అతని పెద్ద కుమార్తె ఆకాంక్ష వివాహం చేసుకుంది. చార్టర్డ్ అకౌంటెంట్‌గా కొనసాగుతున్నారు. చిన్న కూతురు అంజలి అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లో ఉన్నారు.

పకడ్బందీగా రొట్టెల పండగ

అధికారులకు సెలవులరద్దు

ఏర్పట్లు పక్కాగా చేపట్టాలి: మంత్రులు

నెల్లూరు,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. రొట్టెల పండుగ సమయంలో అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సెలవులో ఉన్న అధికారులు కూడా రావాలని కోరారు. రొట్టెల పండుగ పూర్తయ్యే వరకూ ఎవరికి సెలవులు ఉండవని స్పష్టం చేశారు. చెరువు వద్ద ఏర్పాట్లు బాగుండాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం లేకుండా అందరూ పని చేయాలన్నారు. పోలీసులు ఎక్కువ చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని కోరారు. లాంటి ఇబ్బందులూ లేకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య శాఖ చాలా కీలకంగా పని చేయాలన్నారు. వైద్యులు, హెల్త్ వర్కర్లను రొట్టెల పండుగ కోసం కేటాయించాని ఆదేశించారు. రహదారులపై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ÷ర్ సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు ప్రభుత్వంలోని ఏ శాఖలోనూ నిధులు లేవని.. మున్సిపల్ శాఖలో రూ.3500కోట్లు మాత్రమే ఉన్నాయని మంత్రి నారాయణ తెలిపారు. టీడీపీ పాలనలో క్రమేణా దర్గాని అభివృద్ధి చేశామన్నారు. పండుగ కోసం వచ్చే భక్తులు కోసం అన్ని వసతులు కల్పించామన్నారు. బుధవారం నెల్లూరులో పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ... ప్రతి ఏడాది భక్తులు పెరుగుతున్నారని చెప్పారు. విదేశాల నుంచి సైతం భక్తులు రొట్టెల పండుగకు వస్తారని అన్నారు. దర్గాలోని పనులను కొద్దిగా సమయం తీసుకొని పూర్తి చేస్తామని తెలిపారు. పారిశుధ్యం, తాగునీరు, పార్కింగ్, వసతులు ఉండాలన్నారు. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి, రొట్టెల పండుగకి వచ్చే భక్తులకు ఏ ఇబ్బంది రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. రూ.కోటీ 57 లక్షలకు టెండర్లు పాడినట్లు తెలిపారు. దర్గా అభివృద్ధికి ఈ నిధులు వినియోగించుకునే ఏర్పాట్లు చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నిక

మూజువాణి ఓటుతో రెండోసారి బాధ్యతలు

అభినందించిన ప్రధాని మోడీ, విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి ఓంబిర్లా గెలుపొందారు. బుధవారం జరిగిన ఓటింగ్‌లో ఇండియా కూటమి అభ్యర్థి కె.సురేశ్‌పై ఓం బిర్లా గెలుపొందారు. మూజువాణీ ఓటుతో ఓంబిర్లా విజయం సాధించినట్లు ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రకటించారు. ఉదయం సభ ప్రారంభం కాగానే ఎన్డీయే కూటమి తరఫున లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా పేరును ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తూ సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు, ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరఫున కె.సురేశ్ పేరును శివసేన (యుబిటి) ఎంపీ అరవింద్ సావంత్ తీర్మానం చేశారు. దీన్ని పలువురు విపక్ష ఎంపీలు బలపర్చారు. అనంతరం స్పీకర్ పదవికి ఎన్నిక చేపట్టారు. మూజువాణీ ఓటుతో చేపట్టిన ఈ ఎన్నిక పక్రియలో ఓం బిర్లా విజేతగా నిలిచారు. స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలిపారు. అనంతరం ఓంబిర్లాను మోదీ, రాహుల్, కిరణ్ రిజుజు సాదరంగా సభాపతి స్థానం వద్దకు తీసుకెళ్లి స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టారు. స్పీకర్ పదవికి ఈ సారి ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు ప్రతిపక్షాలతో జరిపిన చర్చలు ఫలించలేదు. డిప్యూటీ స్పీకర్ పదవిని ఇవ్వాలన్న షరతుకు ప్రభుత్వం అంగీకరించకపోవడంతో స్పీకర్ స్థానానికి విపక్ష ఇండియా కూటమి అభ్యర్థిని నిలిపింది. ఇండియా కూటమి తరఫున సీనియర్ ఎంపీ కొడికున్నిల్ సురేశ్ బరిలో నిలిచారు. దీంతో గత 50 ఏండ్లలో తొలిసారిగా, స్వతంత్ర భారత చరిత్రలో మూడోసారి లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. ఈ క్రమంలో 18వ లోక్‌సభ స్పీకర్‌గా మరోసారి బీజేపీ ఎంపీ ఓం బిర్లా ఎన్నికయ్యారు. వరుసగా రెండోసారి లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు. బుధవారం లోక్‌సభలో జరిగిన ఎన్నిక పక్రియలో ఇండియా కూటమి అభ్యర్థిపై మూజువాణి ఓటుతో విజయం సాధించారు. ఓం బిర్లా కోటా-బుండి లోక్‌సభ స్థానం నుంచి మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019లో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని మోదీ 2.0 ప్రభుత్వంలో లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈసారి కూడా ఉన్‌డిఎ ఆయనను లోక్‌సభ స్పీకర్ అభ్యర్థిగా ప్రకటించింది. ఇతర పార్టీలు కూడా బయటి నుండి ఓం బిర్లాకు మద్దతు పలికారు. దీంతో ఓం బిర్లా రెండవసారి లోక్‌సభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఓం బిర్లా వరుసగా రెండు పర్యాయాలు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన రాజస్థాన్‌కు చెందిన బలరాం జాఖర్‌తో సమానంగా నిలిచి చరిత్ర సృష్టించారు. ఇప్పటి వరకు లోక్‌సభ స్పీకర్‌గా వరుసగా రెండుసార్లు ఎన్నికై తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఏకైక లోక్‌సభ స్పీకర్‌గా బలరాం జాఖర్ నిలిచారు. తెలుగు వారైన నీలం సంజీవరెడ్డి, జిఎంసి బాలయోగి వంటి అనుభవజ్ఞులైన నాయకులు, సంగ్మా కూడా రెండుసార్లు లోక్‌సభ స్పీకర్ అయినప్పటికీ 5 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు. బలరామ్ జాఖర్ 1980 నుండి 1985 వరకు తిరిగి 1985 నుండి 1989 వరకు తన రెండు పర్యాయల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఇక రెండు పర్యాయాలు లోక్‌సభ చేసిన వారిలో ఎం.ఏ. అయ్యంగార్ ప్రథముడు. స్వాతంత్ర భారత దేశంలో మొట్ట మొదటి లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ అయిన అయ్యంగార్, మార్చి 8, 1956 నుండి మే 10, 1957 వరకు స్పీకర్‌గా పనిచేశారు. ఆపై మళ్లీ మే 11, 1957 నుండి ఏప్రిల్ 16, 1962 వరకు ఎన్నికయ్యారు. లోక్‌సభ తొలి స్పీకర్ గణెళిష్ వాసుదేవ్ మావలంకర్ మరణం తర్వాత అయ్యంగార్ తొలిసారి స్పీకర్ అయ్యారు. అయ్యంగార్ సభాపతిగా ఆమోదించిన మైలురాయి చట్టాలలో వరకట్న నిషేధ చట్టం ఒకటి. ఇక తర్వాత డాక్టర్ గుర్దియాల్ సింగ్ ధిల్లాన్ ఆగస్టు 8, 1969న మొదటిసారిగా లోక్‌సభ స్పీకర్ అయ్యారు. మార్చి 17, 1971 వరకు ఆ స్థానంలో కొనసాగారు. స్పీకర్‌గా అతని రెండవ పదవీకాలం మార్చి 22, 1971న ప్రారంభమై డిసెంబర్ 1, 1975 వరకు కొనసాగింది. ఓం బిర్లా విషయానికి వస్తే, ఇప్పటివరకు పోటీ చేసిన ఆరు ప్రధాన ఎన్నికల్లో అజేయంగా నిలిచారు. 2019లో బీజేపీ ఆయనను లోక్‌సభ స్పీకర్‌గా చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. రెండోసారి ఎంపీ అయిన బిర్లా లోక్‌సభ స్పీకర్ కావడం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఇక మరోసారి ఓం బిర్లాను ఎన్డీయే అభ్యర్థిని చేసింది.

కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటా

ప్రజాదర్బార్‌లో మంత్రి లోకేశ్

(మొదటి పేజీ తరువాయి..)

కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3 వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీనిని రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వడం లేదని తెలిపారు. అందుకయ్యే గ్యాస్ కూడా తమ జీతం డబ్బుల నుంచే ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందడం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు. దివ్యాంగులమైన తమకు పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగించే తాను అనారోగ్యానికి గురై ఇంటికే పరిమితం అయ్యానని, పింఛన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం అందించాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తనకు నాలుగు చక్రాల ద్విచక్రవాహనం ఇప్పించి ఆదుకోవాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన ఎస్.రమేష్ విన్నవించారు. మంగళగిరి పట్టణంలో ఆశా కార్యకర్తలుగా పనిచేస్తున్న తమకు పనికి తగిన జీతం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని, సెలవులు మంజూరు చేయించాలని కోరారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని లోకేశ్ వారికి హామీ ఇచ్చారు.

అమిత్ షాపై అభ్యంతకర వ్యాఖ్యలు

జూలై2న హాజరు కావాలంటూ కోర్టు తాఖీదు

లక్నో,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అభ్యంతకర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపిస్తూ దాఖలు చేసిన పరువునష్టం కేసులో జులై 2వ తేదీన తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఎంపి-ఎమ్మెల్యే కోర్టు బుధవారం ఆదేశించింది. ఈ కేసులో తనను కూడా ప్రతివాదిగా చేర్చుకోవాలంటూ రాంప్రతాప్ అనే వ్యక్తి చేసిన అభ్యర్థనను పిటిషనర్ తరఫు న్యాయవాది సంతోష్ కుమార్ పాండే వ్యతిరేకించారు. రాంప్రతాప్ అనే వ్యక్తి బాధితుడిని కాని ఈ కేసుతో సంబంధం ఉన్న వ్యక్తి కాని కాదని పాండే వాదించారు. అయితే పాండే వాదనను రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కాశీ ప్రసాద్ శుక్లా తోసిపుచ్చారు. అయితే ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం రాం ప్రతాప్ అభ్యర్థనను కొట్టివేస్తూ జులై 2న తుదపరి విచారణ రోజున రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ 2018లో రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు దాఖలైంది. బిజెపి నాయకుడు విజయ్ మిశ్రా ఈ కేసు దాఖలు చేశారు.

జగన్‌కు రూల్స్ కూడా తెలియవు

ప్రతిపక్షనేత హోదా ఇస్తే రాదు

ప్రజలు తగిన మెజార్టీ ఇస్తేనే వస్తుంది

సలహాలు ఇచ్చేవారిని మార్చుకుంటే మంచిది

సభవ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు

అమరావతి,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హోదా తాము కాదని ప్రజలే ఇవ్వలేదని శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలంటూ రాసిన లేఖపై స్పందించారు. జగన్‌మోహన్ రెడ్డి తప్పుడు సమాచారంతో లేఖలు రాశారని ఆయన రూల్ బుక్ చదవాలని సూచించారు. ఆయన చదవకపోతే మనుషుల్ని పెట్టి చదివించు కోవాలన్నారు. లేఖ రాసిన సలహాదారుడ్ని కూడా మార్చుకోవాలని అందులో అన్నీ తప్పులే ఉన్నాయన్నారు. గతంలో పదిశాతం ఎమ్మెల్యేలు లేకపోయినా పి జనార్ధన్ రెడ్డిని ప్రతిపక్షనేతగా గుర్తించారంటూ లేఖలో రాశారని.. తెలియకపోతే తెలుసుకోవాలన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీ పక్ష నేత మాత్రమేనన్నారు. ప్రధాన ప్రతిపక్షహోదా ఇవ్వలేదన్నారు. లోక్‌సభలో పి ఉపేంద్రను ప్రతిపక్షనేతగా గుర్తించారని జగన్ చెప్పడం కూడా తప్పేనన్నారు. సభలో కోరానికి తగ్గ బలం ఉంటేనే ప్రతిపక్ష నేత హోదా ఇస్తారని పయ్యావుల స్పష్టం చేశారు. వైసీపీ పక్ష నేతగా ప్రతిపక్షంగా జగన్ ఉంటారని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తింపు మాత్రం ఉండదన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతకు కేబినెట్ హోదా ఉంటుందని ఆ హోదా కోసమే జగన్ లేఖలు రాస్తున్నారని పయ్యావుల విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు సలహా దారులను పెట్టుకోని నీకు ఈ గతి పట్టింది జగన్.. మళ్లీ అదే సలహాదారులతో స్పీకర్‌కు లేఖ రాసినట్లు ఉన్నావు.. ఇలాగే ఉంటే నీ రాజకీయం ఇంకా దారుణంగా ఉంటుందని సలహా ఇచ్చారు. సఎం తర్వాత ప్రతిపక్షనేత ప్రమాణ స్వీకారం చేయాలని అన్న జగన్‌కు అసలు సభ నియమాలు తెలుసా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదాలో ఉండేందుకు కనీస మెజార్టీ ఎమ్మెల్యేలు కూడా లేని వైసీపీ.. ప్రతిపక్ష హోదా ఇవ్వాలని ఎలా అడుగుతుందని ప్రశ్నించారు. అసలు జగన్ కు ఇలాంటి సలహా ఇచ్చిందెవరో ఒకసారి అన్నీ తెలుసుకుని సలహాలివ్వాలని సూచించారు. జగన్ రాసిన లేఖలోని ప్రతి అంశానికి పయ్యావుల సమాధానం ఇచ్చారు. అన్నీ తప్పుడు సమాచారమేనని తేల్చారు. సభ విలువలు, సంప్రదాయాల మీద నడుస్తుందని జగన్ వాటిని ఏ మాత్రం లెక్క చేయడం లేదన్నారు. ఏపీ అసెంబ్లీలో తానే ప్రతిపక్ష నేత అని జగన్ చెబుతున్నారు. అధికార పార్టీ కాకుండా ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే ఆ పార్టీ నేతే ప్రధాన ప్రతిపక్ష నేత అవుతారని పది శాతం సీట్లు ఉండాలనే నిబంధన ఎక్కడా లేదని .. స్పీకర్ కు లేఖ రాశారు. కేంద్రం ఈ సారి మాత్రమే ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. అంతకు ముందు రెండు సార్లు కూడా ప్రధాన ప్రతిపక్ష నేత లేరు. కాంగ్రెస్ పక్ష నేతకు సంఖ్యాబలం లేకపోవడంతో ఆ హోదా ఇవ్వలేదు. కానీ జగన్ మాత్రం తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాల్సిందేనని లేఖలు రాస్తున్నారు.

చిరుతను తప్పించబోయి కారు బోల్తా

భార్య మృతి....భర్తకు తీవ్ర గాయాలు

నిజామాబాద్,జూన్26(పీపుల్స్ మోటివేషన్):

చిరుతను తప్పించబోయి కారు బోల్తాపడడంతో భార్య మృతి చెందగా భర్త తీవ్రంగా గాయపడిన సంఘటన కామారెడ్డి జిల్లా మోపాల్ మండలంలో జరిగింది. గాంధారి మండలం యాచారం గ్రామానికి మాలోత్ ప్రభాకర్- లలిత అనే దంపతులు మంగళవారం బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఎల్లమ్మకుంట శివారులోకి రాగానే చిరుత రోడ్డుపైకి రావడంతో కారు పక్కకు తప్పించారు. దీంతో కారు బోల్తాపడడంతో భార్య లలిత ఘటనా స్థలంలోనే మృతి చెందగా భర్త ప్రభాకర్ తీవ్రంగా గాయపడ్డాడు. వాహనదారులు భర్తను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

రాజమౌళి దంపతులకు అరుదైన గౌరవం

'ఆర్ఆర్ఆర్'తో ప్రపంచ వేదికపై తెలుగు సినిమా సత్తా చాటారు దర్శకధీరుడు రాజమౌళి. తాజాగా ఆయనతో పాటు ఆయన భార్య రమా రాజమౌళి కూడా అరుదైన ఘనతను దక్కించుకున్నారు. ఆస్కార్ అకాడమిలో చేరేందుకు ఆహ్వానం అందుకున్నారు. దర్శకుల కేటగిరిలో రాజమౌళి కాస్ట్యూమ్ డిజైనర్ జాబితాలో రమా రాజమౌళి ఈ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఈ సంవత్సరం మొత్తం 57 దేశాల నుంచి 487 మంది సభ్యులకు ఆస్కార్ అకాడమి ఆహ్వానం పంపింది. అందులో భారత్ నుంచి వీరిద్దరితో పాటు మరికొందరు సినీ ప్రముఖులు కూడా ఉన్నారు. షబానా అజ్మీ, రితేశ్ సిద్వానీ, రవి వర్మన్ తదితరులు అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ అండ్ ఆర్ట్స్ ఆహ్వానం అందుకున్న వారిలో ఉన్నారు. తాజాగా దీనిపై అకాడమీ పోస్ట్ చేస్తూ.. 'ఈ సంవత్సరం కొత్త సభ్యులకు ఆహ్వానం పంపుతున్నందుకు సంతోషిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన కళాకారులు, నిపుణులకు అకాడమీ స్వాగతం పలుకుతోంది' అని పేర్కొంది. ఇక టాలీవుడ్ నుంచి గతేడాది కొందరు ప్రముఖులు ఈ అకాడమిలో చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆర్ఆర్ఆర్‌లో నటించిన రామ్ చరణ్, ఎన్టీఆర్‌లతో పాటు కీరవాణి, సెంథిల్‌కుమార్ గతంలో ఈ అకాడమిలో సభ్యత్వం సాధించారు. ఇక సినిమాల విషయానికొస్తే.. రాజమౌళి ప్రస్తుతం మహేశ్‌బాబుతో చేయనున్న ప్రాజెక్ట్ పనుల్లో బిజీగా ఉన్నారు. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నారు. ఇందులో హాలీవుడ్ నటీనటులు భాగం కానున్నట్లు సమాచారం.

అవినీతి సబ్జెక్టుగా భారతీయుడు-2

మూడో పార్ట్ కూడా ఉంటుందన్న శంకర్

కమల్ హాసన్ హీరోగా దర్శకుడు శంకర్ రూపొందించిన చిత్రం 'భారతీయుడు'. 1996లో వచ్చిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా తాజాగా 'భారతీయుడు 2' ను తెరకెక్కించారు. జులై 12న ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో మూవీ టీమ్ మీడియాతో ముచ్చటించి పలు విషయాలు పంచుకుంది. కమల్ హాసన్ మాట్లాడుతూ.. 'అవినీతి విషయంలో అందరి మైండ్ సెట్ మారాలి. 'భారతీయుడు' మొదటి పార్ట్ వచ్చినప్పటికీ, ఇప్పటికీ ఈ విషయంలో ఏం మార్పు రాలేదు. ఈ సినిమా అంతా అవినీతి నేపథ్యంలోనే తెరకెక్కించారు. ఇది చూశాక చాలామంది ఆలోచిస్తారు. నేను గతంలో నటించిన కొన్ని చిత్రాల్లోని పాత్రలతో పోలిక ఉండడంతో 'భారతీయుడు'లో భాగం కావాలని అనుకోలేదు. అందుకే శంకర్ తనంతట తానుగా నన్ను తప్పించాలని కావాలనే నా రెమ్యునరేషన్ పెంచాను. కానీ, నిర్మాతలు నా డిమాండ్లు అంగీకరించడంతో ఆ చిత్రంలో నటించాను. శంకర్‌కు తన కథపై నమ్మకం ఎక్కువ. నాతోనే తీయాలని పట్టుబట్టి 'భారతీయుడు' తీశాడు. అతని పట్టుదల చూసి నేను ఆశ్చర్యపోయాను' అని చెప్పారు. తనను ఎన్నో ఏళ్లుగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. భారతీయుడు కథను మూడు పార్ట్‌లుగా ఎందుకు తీయాల్సివచ్చిందో శంకర్ వివరించారు. 'భారతీయుడు' మొదటి భాగం ఒక స్టేట్‌లో జరిగే కథ. 3.20 గంటల నిడివి. ఆ చిత్రం బ్లాక్‌బస్టర్ అయింది. ఇప్పుడు 'భారతీయుడు 2' దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన కథ. సినిమా ప్రారంభించినప్పుడు ఒక్క పార్ట్‌లోనే మొత్తం చూపించాలని భావించాం. కానీ, చిత్రీకరణ మొదలుపెట్టాక అన్ని సన్నివేశాలు అద్భుతంగా వచ్చాయి. ఒక్క పార్ట్‌లోనే దీన్ని చూపించాలంటే కొన్ని సన్నివేశాలు కట్ చేయాలి. లేదంటే నిడివి తగ్గించాలి. అలా చేస్తే వాటిలో ఉన్న పవర్ పోతుంది. అన్ని సీన్స్ బాగా వచ్చాయి. ఎక్కడా బోర్ కొట్టడం లేదనిపించింది. అందుకే దీన్ని మరో పార్ట్ (భారతీయుడు 3) చేయాలని నిర్ణయించుకున్నాం' అని తెలిపారు.

కల్కి ప్రీ బుకింగ్స్‌లో రికార్డు

సలార్‌ను మించి కలెక్షన్లు

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి' విడుదలకు ముందే రికార్డులు సృష్టిస్తోంది. ప్రీ సేల్ బుకింగ్స్‌లో ఇప్పటికే కొన్ని బ్లాక్ బస్టర్ చిత్రాల రికార్డులను బ్రేక్ చేయగా.. ఇప్పుడు 'సలార్' రికార్డును కూడా అధిగమించింది. ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ కల్కి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓవర్సీస్‌లో మాత్రం ఒకరోజు ముందుగానే విడుదల కానుంది. తాజాగా ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం ప్రీ సేల్స్ ఓపెన్ చేయగా అవి ప్రభాస్ గత చిత్రం రికార్డును బ్రేక్ చేశాయి. 'సలార్' ప్రీ సేల్ బుకింగ్స్‌ను 'కల్కి' రిలీజ్‌కు ఒక్కరోజు ముందుగానే క్రాస్ చేసింది. ఈ చిత్రం ప్రీ సేల్స్ ప్రారంభించిన గంటల్లోనే 'ఆర్ఆర్ఆర్' రికార్డులను బ్రేక్ చేసింది. ఇక ఇప్పటి వరకు కేవలం నార్త్ అమెరికాలోనే 1,25,000 టికెట్స్ అమ్ముడైనట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. మరోవైపు 'కల్కి' ఓపెనింగ్ కలెక్షన్లు రూ.200 కోట్లు ఖాయమంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ప్రభాస్ గతంలో నటించిన 'బాహుబలి-2', 'సలార్', 'ఆదిపురుష్', 'సాహో' చిత్రాలు మొదటిరోజు రూ.100కోట్లు సాధించిన సంగతి తెలిసిందే. వీటికంటే 'కల్కి'కి ఎక్కువ కలెక్షన్లు వచ్చే అవకాశమున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నారు. ప్రభాస్ సరసన దీపికా పదుకొణె నటించిన ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్‌లో అగ్ర నటీనటులు అమితాబ్ బచ్చన్, దీపిక పదుకొణె, కమల్‌హాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తాజాగా వీరంతా నాగ్ అశ్విన్‌పై, 'కల్కి' కథపై ప్రశంసలు కురిపించారు.

నేడు కల్కి 2898 ఏడి విడుదల

గతంలో ఏ సినిమాకు రానంత క్యూరియాసిటీ

ప్రభాస్, దర్శకుడు నాగ్ అశ్విన్ కాంబినేషన్ లో వస్తున్న 'కల్కి 2898 ఏడి' నేటి ఉదయం విడుదల కాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోసినిమా ప్రియులు అందరూ ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే అనేక సంచలనాలు నమోదు చేస్తోంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లను మించి ఈ మూవీకి పబ్లిసిటీ వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకోన్, దిశా పటాని లాంటి దిగ్గజ నటీనటులు వున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రచార చిత్రాలు ఆసక్తికరంగా ఉండటమే కాకుండా, సినిమాపై మరింత ఉత్కంఠని పెంచింది. ఈ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ సినిమా పురాణాల ఆధారంగా కల్పిత కథని తీశానని చెప్పారు. శ్రీకృష్ణ భగవానుని నిర్యాణంతో ద్వాపరయుగం తరువాత కలియుగం ప్రారంభం అవుతుంది. అమితాబ్ బచ్చన్ అశ్వద్ధామ పాత్రలో కనపడనున్నారు. ఇప్పటికే చాలామంది అశ్వద్ధామ గురించి తెలుసుకోవడానికి అంతర్జాలంలో వెతుకుతున్నారు. అడిగి తెలుసుకుంటున్నారు. కమల్ హాసన్ కలి పాత్రలో కనపడనున్నారని అంటున్నారు. ఇప్పుడు నడుస్తున్నది కలియుగం! కలి ప్రభావం గురించి భాగవతంలో వ్యాస మహర్షి చెపుతారు. పోతన గారు ఆ భాగవతాన్ని తెలుగులోకి అనువదించారు. కలి అంటే ఎవరు, అతని ప్రభావం ఎలా ఉంటుంది అనే ప్రశ్నలు ఇప్పుడున్న యువకులు తమ సందేహాల్ని అడిగి తెలుసుకుంటున్నారు. అశ్వద్ధామ పాత్ర వేసిన అమితాబ్ బచ్చన్ ఎందుకు ఒంటికి గుడ్డలు చుట్టుకొని కనపడ్డారు, మామూలుగా అశ్వద్ధామకి శ్రీకృష్ణుడు ఎందుకు శాపం ఇచ్చారు, ఇవన్నీ సందేహాలు అడుగుతున్నారు. మరి నాగ్ అశ్విన్ అశ్వద్ధామతో మొదలుపెట్టి కలియుగ అంతం ఎలా అవబోతోంది అని కూడా చూపిస్తారా, లేక ద్వాపరయుగం చివర్లో ఏమి జరిగింది, కలియుగం ఎలా మొదలైంది, ఎలా వుండబోతోంది, చివర్లో ఏమవుతుంది ఈ విషయాలను చూపిస్తారా, కథ ఎలా వుండబోతోంది అనే విషయాలు ఆసక్తికరంగా ఉంటాయి అని అంటున్నారు. ప్రచార చిత్రాలు చూస్తే అందులో అమితాబ్ బచ్చన్ ఒక ప్రధాన పాత్రలో కనపడితే, ఇంకో ప్రధాన పాత్ర భైరవ పాత్ర అయిన ప్రభాస్. భైరవ అంటే ఈశ్వరుడు అని కూడా ఒక అర్థం వస్తుంది. అయితే ఇక్కడ ఇంకో ఆసక్తికర అంశం ఏంటంటే, నేపాల్ దేశంలో పాండవులలో అతి బలసంపన్నుడు అయిన భీముడిని దేవుడుగా కొలుస్తారు. అక్కడ భీమునికి అనేక దేవాలయాలు వున్నాయి. అక్కడ భీముడిని భైరవుడు అని కూడా పిలుస్తారు. మరి నాగ్ అశ్విన్ తీసుకున్న భైరవ పాత్ర నేపాల్ లో పూజించే భీముడి కి స్ఫూర్తిగా ఏమైనా తీసుకున్నారా. ఇవన్నీ సినిమా చూస్తే కానీ తెలియదు. కలియుగంలో కలి ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. కలి ఎలా ఉంటాడు అనే విషయంలో అతని వర్ణన కూడా చాలా ఏహ్యంగా ఉంటుంది. పురాణాల్లోనూ కలియుగంలో ప్రజలు ఎలా ఉండబోతున్నారు, ఎటువంటి పరిస్థితులు ఎదురవుతాయి అనే విషయాల గురించి వ్యాస మహర్షి చెప్పారు. కలియుగం అంతం అవుతున్న కొద్దీ, సమాజంలో అధర్మం పూర్తిగా నశిస్తుంది, మానవుని ఆయుః ప్రమాణాలు పూర్తిగా తగ్గిపోతాయి, దోపిడీలు, దొంగతనాలు, బలవంతుడిదే రాజ్యం అనే విధంగా ఉంటుంది అని చెప్పారు. తండ్రి, కుమారుడు ఇద్దరూ ఒకే అమ్మాయిని వివాహం చేసుకునే స్థితికి వస్తుంది, అంటే అధర్మం అంతగా ప్రబలుతుంది అని చెప్పారు వ్యాస మహర్షి. ధర్మం అనేది పూర్తిగా నశించిపోయిన శంభాలా అనే గ్రామంలో రోజు విష్ణుయశుడు, సుమతి అనే దంపతులకు కల్కి అవతారంగా భగవానుడు జన్మిస్తానని చెబుతారు. ఇప్పుడు 'కల్కి 2898 ఏడి' అని పేరు పెట్టిన దర్శకుడు నాగ్ అశ్విన్ ప్రభాస్ ని ఏవిధంగా చూపించబోతున్నారు అనేది ఆసక్తికరం. కాశీకి పురాణాల్లో ఎంతో ప్రత్యేకత వుంది. ఈ నగరం గురించి చాలా గొప్పగా చెపుతారు. యుగాంతం అయిపోయి ప్రళయం వచ్చినప్పుడు, ప్రపంచం అంతా నీటితో మునిగిపోయి, చిమ్మ చీకటితో నిండి ఉంటే, ఒక్క కాశీ నగరం మాత్రం చెక్కు చెదరకుండా ఉంటుంది అని పురాణాల్లో చెపుతారు. ఈశ్వరుడు కాశీ నగరంలో తపస్సు చేసాడని అతను సృష్టించిన నగరమే ఇది, అందుకని ఎంత ప్రళయం వచ్చినా ఈ కాశీ నగరం మాత్రం చెక్కు చెదరకుండా ఉంటుందని అంటారు. 'కాశ్యాన్తు మరణాన్ ముక్తి: అంటే కాశీలో మరణిస్తే ముక్తి లభిస్తుంది అని విశ్వాసం. అటువంటి కాశీ నగరాన్ని ఒక ప్రధాన పాత్ర చేశారు దర్శకుడు నాగ్ అశ్విన్. ఇలా పురాణాల ప్రాతిపదికగా ఒక కల్పిత కథతో ప్రేక్షకుల ముందుకు 'కల్కి 2898ఏడి' అనే సినిమా వస్తోంది. ఇందులో నాగ్ అశ్విన్ తన కల్పిత పాత్రలతో ఎటువంటి కథని ప్రేక్షకులకి అందించబోతున్నారు అనే విషయం నేటి ఉదయం తెలుస్తుంది.

KALKI
2898-AD

అమర్ సింగ్ చంకీల కోసం 16 కిలోల బరువు పెరిగా

ఇటీవల విడుదలైన 'అమర్ సింగ్ చంకీల'తో విజయాన్ని అందుకున్నారు బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా. ఈ సినిమా కోసం ఆమె 16 కిలోల బరువు పెరిగారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో దీని గురించి ప్రస్తావిస్తూ.. ఎంతమంది హీరోయిన్లు ఇలా బరువు పెరగడానికి సిద్ధంగా ఉన్నారని ప్రశ్నించారు. 'కెరీర్ ప్రారంభంలో సరైన కథలను ఎంపిక చేసుకోలేకపోయాను. ప్రేక్షకులు నా నుంచి మంచి పాత్రలను కోరుకుంటున్నారని అర్థమైంది. దానికోసం హోం వర్క్ చేయాలని నిర్ణయించుకున్నా. సవాళ్లతో కూడిన కథలను ఎంచుకోవడం ప్రారంభించాను. అలాంటివి చేస్తేనే ఎక్కువ గుర్తింపు వస్తుంది. 'అమర్ సింగ్ చంకీల' కోసం నేను 16 కిలోల బరువు పెరిగాను. ఎంతమంది ఇలా బరువు పెరగడానికి సిద్ధంగా ఉన్నారు?. ఈరోజుల్లో ఇలాంటి సాహసం తక్కువమంది హీరోయిన్లు చేస్తారు. ఇండస్ట్రీ మొత్తంలో ఒకరో, ఇద్దరో దీనికి అంగీకరిస్తారు. అంకితభావం, నిబద్ధత కలిగిన హీరోయిన్లు మాత్రమే ఇలా చేయగలరు. ఈ చిత్రం నాకు అసాధారణ ప్రయాణం. లైవ్‌లో ఎలా పాడాలో రెండేళ్లు శిక్షణ తీసుకున్నా. రిస్క్ తీసుకున్నాను కాబట్టే చిత్రం విజయం సాధించింది. కష్టానికి తగిన ప్రతిఫలం ఎప్పుడూ ఉంటుంది' అని చెప్పారు. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్లా'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. ఇటీవల 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com